విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శనివారం 07 సెప్టెంబరు 2024 8 పేజీలు

కేరళ తోడుంటది

విజయవాడ నగరంలోని సింగ్‌నగర్ వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న సీపీఐ బృందం

విశాలాంధ్ర-గన్నవరం/ విజయవాడ (చిట్టినగర్) : గత ఐదు రోజులుగా విజయవాడ నగర ప్రజలు వరద ముంపులో ఇళ్ళు మునిగిపోయి బాధలు పడటం బాధ కలిగిస్తుందని, కేరళ మీకు తోడు ఉంటదని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, కేరళ ఎంపీ సంతోష్ కుమార్ అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో ముంపు ప్రాంతాల పర్యటన సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ వరద ముంపు పరిస్థితుల్లో మార్పు రాకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. ప్రజల ఇబ్బందుల్లో ఉన్నారని, రాజకీయాలకిది సమయం కాదాని, ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వానికి మద్దతునివ్వాల న్నారు. ఇలాంటి విపత్తు పునరావృతం కాకూడదని ప్రభుత్వాన్ని కోరారు. విజయవాడ ప్రజలకు మనోధైర్యమిచ్చేలా అధికారుల కృషి బాగుందన్నారు.

అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ మిగతా 2లో ...

- విపత్తు పునరావృతం కాకూడదు
- రాజకీయాలకి ఇది సమయం కాదు
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, కేరళ ఎంపీ సంతోష్‌కుమార్
- ప్రజల బాధలను కలిసి పరిష్కరిద్దాం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ
- ముంపు ప్రాంతాలలో సీపీఐ బృందం పర్యటన

రైతులను ఆదుకోవాలి

పెదకాకాని మండలం నంబూరులో నీట మునిగిన పంటపొలాలను పరిశీస్తున్న సీపీఐ బృందం

విశాలాంధ్ర-పెదకాకాని : రాష్ట్రంలో అధిక వర్షాలు, వరదల కారణంగా పంట నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఐ పార్లమెంటరీ నాయకులు, రాజ్యసభ సభ్యులు, సీపీఐ కేంద్ర కమిటీ సభ్యులు సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా పెదకాకాని మండల పరిధిలోని నంబూరు గ్రామంలో అధిక వర్షాలకు ముంపుకు గురైన పంట పొలాలను కేరళ రాష్ట్ర సీపీఐ పార్లమెంటరీ నాయకులు సంతోష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి జమలయ్య, సీపీఐ కేంద్ర కమిటీ సభ్యురాలు అక్కినేని వనజలతో కూడిన సీపీఐ బృందం శుక్రవారం పరిశీలించింది. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ నంబూరు గ్రామంలో హై లెవెల్ కాలువ, గుంటూరు ఛానల్ కాలువలకు గండిపడి వేల ఎకరాలు పంట పాడైపోయిందని ఆవేదన మిగతా 2లో ...

వరద బాధితులకు విరాళాలు

విశాలాంధ్ర-వినుకొండ : విజయవాడ కృష్ణానది వరద బాధితుల సహాయార్థం వినుకొండ పట్టణంలో సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం విరాళాలు సేకరించినట్లు సీపీఐ సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో వరదలతో నష్టపోయి, నేటికీ వారి స్వగృహములకు వెళ్లి నివసించలేని దుస్థితిలో ఉన్నారని, మంచినీరు కూడా లేక, శిబిరాలలో నేటికీ నివసిస్తున్న వారి కోసం సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు శుక్రవారం వినుకొండ పట్టణంలో సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రూ.20,500 వేలు విరాళాలు సేకరించి పంపినట్లుగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి మిగతా 2లో ...

గుంటూరు జిల్లా తాడికొండ మండలంలోని పొన్నెకల్లు గ్రామంలో పచ్చల శ్రీనివాసరావు మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, కార్యాలయ కార్యదర్శి వి.రమణ తదితరులు

బుడమేరు ముంపు బాధితులు

సురక్షిత ప్రాంతాలకు

విశాలాంధ్ర-గుడివాడ : బుడమేరు ముంపు బాధిత గ్రామాల ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక గుడివాడ మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బాలాజీ రెవెన్యూ, జలవనరుల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి బుడమేరు వరద పరిస్థితి పై సమీక్షించారు. బుడమేరు, రైవస్, బందరు, కె.ఈ.బి. బంటుమిల్లి కాలువల ప్రవాహం గురించి రేఖా చిత్రపటం ద్వారా జిల్లా కలెక్టర్కు జలవనరుల శాఖ మిగతా 2లో ...

బాధితులను ఆదుకుంటాం

కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని



విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జిల్లాలో వరద ముంపుకు గురైన ప్రాంతాల్లో బాధితులను ప్రభుత్వం ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో ఆదు కుంటామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం కొల్లిపర మండలంలో వరద ముంపుకు గురైన అన్నవరపులంక, కొత్తూరులంక గ్రామాలను పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహతో కలసి పరిశీలించారు. కొత్తూరి లంకలో కేంద్ర మంత్రి పెమ్మసాని, కలెక్టర్ నాగలక్ష్మీ ద్విచక్రవాహనంపై ప్రయాణించి నది కోతకు గురైన గట్టును పరిశీలించారు. అన్నవరపు లంకలో నది గట్టును పరిశీలించారు. అక్కడ గ్రామస్తుల వినతి మేరకు కాజ్ వే నిర్మాణానికి సంబంధించి త్వరలోనే ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని తెలిపారు. వరద ముంపు నీటితో ఇళ్లకు, మిగతా 2లో ...

(మొదటి పేజీ తరువాయి)

కేరళ మీకు తోడుంటది

గత ఐదు రోజులుగా అన్ని వరద ముంపు మండలాలు, ప్రాంతాలు పర్యటించామని, ఆహారం, మంచినీటి కోసం చిన్న సందుల్లో ప్రజల పడుతున్న ఇబ్బందులు చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వరద నీరు కలుషితమై అనారోగ్యాలు ప్రబలే ప్రమాదం ఉందని, ఎన్నడూ లేని విపత్కర పరిస్థితి నేడు ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే దీనిని జాతి విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నిధులు మంజూరు చేసి రాష్ట్ర ప్రజలకు అండగా నిలవాలని కోరారు. కృష్ణాజిల్లాలో లక్ష ఐదు వేల ఎకరాల పంట భూములు మునిగిపోయాయని తెలిపారు. ఇప్పటికే వేల కోట్ల పెట్టుబడులు పోయాయని, చిన్న వ్యాపారస్తులు నష్టపోయారని, ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజల బాధలను పరిష్కరించేందుకు రాజకీయాల కతీతంగా పనిచేయాలని టీడీపీ, వైసిపి పార్టీలు కలిసి రావాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా విజయవాడ ముంపు నగరాన్ని పర్యటించాలని కోరారు. గన్నవరం విమానాశ్రయంలో ఎంపీ సంతోష్ కుమార్ కు పుష్పగుచ్ఛాలతో స్వాగతించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అక్కినేని వనజ, జి ఈశ్వరయ్య, జి ఓబులేసు, కే వి వి ప్రసాద్ బృందం. కేసరపల్లి, సవ్వారిగూడెం, అజిత్ సింగ్ నగర్, డాబా కోట్ల సెంటర్ ముంపు ప్రాంతాలను సీపీఐ నాయకుల బృందం పర్యటించారు. పర్యటన బృందానికి పుష్ప గుచ్ఛాలతో స్వాగతించి, వసతి, భోజన ఏర్పాట్లు చేసిన ఏఐటీయుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, టీ తాతయ్య, కోట మాల్యాద్రి, నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు, విశాలాంధ్ర విజ్ఞాన సమితి నేత టి మనోహర్ నాయుడు, కోల్డ్ రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పి జమలయ్య, ఇస్కస్ రాష్ట్ర నాయకులు ఎం సుబ్బారావు, బి రాయప్ప, వ్యవసాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు, కృష్ణాజిల్లా కార్యదర్శి ఏ ప్రసాద్, నగర సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు, నాయకులు మూలి సాంబశివరావు, కె.వి భాస్కరరావు, తాడి పైడయ్య, కొట్టు రమణ, కంచర్ల నాగేశ్వరరావు, ఎస్ కే భాష, అప్పరబోతు రాము, ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు పరుచూరి రాజేంద్ర, లెనిన్ బాబు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు జాన్సన్ బాబు, లంక గోవిందరాజులు, ఎం సాయి కుమార్, ఎస్ కె సుభాని, మరియదాస్, అలీ, కార్తీక్, తదితరులున్నారు.

రైతులను ఆదుకోవాలి

వ్యక్తం చేశారు. కాలువల గట్లు బలహీనంగా ఉన్నాయని, వాటిని త్వరితగతిన మరమ్మత్తులు చేయాలని గత నాలుగు సంవత్సరాల నుంచి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో వినతులు ఇచ్చినప్పటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నేడు వేలాది ఎకరాల పంట పొలాలు ముంపునకు గురయ్యాయని అన్నారు. అంతేకాకుండా ప్రతి రెండు, మూడు సంవత్సరాలకు ఒకసారి నంబూరు పంట భూములు ముంపునకు గురై రైతులు అపారంగా నష్టపోతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కళ్ళు తెరిచి పంట కాలువల గండ్లు పూడ్చి... కాలువలలో పూడికలు తీయాలని కోరారు. యుద్ధప్రాతిపదికన కాలువల మరమ్మత్తులు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విజయవాడ బుడమేరు పొంగి ఆ ప్రాంత వాసులు సుమారు నాలుగు లక్షల మంది నిరాశ్రయులై పునరావాస కేంద్రాలలో తలదాచుకొని కరెంటు లేక తాగునీరు లేక ఆహారము అందక నానా ఇబ్బందులుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి మాట్లాడుతూ వరదలు, వర్షాలు శాంతించిన తరువాత ముంపుకు గురై పంట నష్టపోయిన రైతాంగానికి న్యాయం జరిగే విధంగా పోరాట కార్యక్రమాలు రూపకల్పన చేసుకుని ముందుకు సాగుతామని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా సీపీఐ కార్యదర్శి దోనేపూడి శంకర్, విజయవాడ టౌన్ సీపీఐ కార్యదర్శి కోటేశ్వరరావు, గుంటూరు నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, సీపీఐ నాయకులు చిన్ని తిరుపతయ్య, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పీవీ జగన్నాథం, కంజుల విఠల్ రెడ్డి, ప్రజానాట్యమండలి నాయకులు జాలాది, పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, నాగిరెడ్డి, యువజన, విద్యార్థి నాయకులు మహంకాళి సుబ్బారావు, సుభాని, నాసర్, రామిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు విరాళాలు

బూదాల శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పిన్నబోయిన వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఏ.పవన్‌కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సోమవరపు దావీదు, సీపీఐ నాయకులు కొప్పరపు మల్లికార్జునరావు, సోడాల సాంబయ్య, షేక్ మస్తాన్, రవణమ్మ, వెంకటలక్ష్మి, దానమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): జేవీఆర్ హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్ర వారం వరద బాధితులకు దుప్పట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. విజయవాడ సింగ్ నగర్, కృష్ణలంక పునరావాస కేంద్రాల్లో పొట్టి శ్రీరాములు వీయంసీ స్కూల్, అన్నపూర్ణ దేవి స్కూల్‌లో ఉన్న వరద బాధితులకు దుప్పట్లు, బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాత పి.తిరుమలరావు, జేవీఎస్‌కే.రెడ్డి, జేవీ రెడ్డి, వి.హజరత్తయ్య గుప్తా, జి.హరి, ఈవీ రెడ్డి, రామకృష్ణ, కే.మార్కెండేయ తదితరులు పాల్గొన్నారు.

బాధితులను ఆదుకుంటాం...

పొలాలకు నష్టం జరిగిన బాధితులతో కేంద్ర మంత్రి మాట్లాడారు. ప్రభుత్వం తరుపున పూర్తి స్థాయిలో నష్ట పరిహారం అందించటం జరుగుతుందన్నారు. అన్నవరపు లంకలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వరద బాధితులకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మీడియా మాట్లాడుతూ వరదల వలన పంటలు నష్టపోయిన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఇన్సూరెన్స్ ద్వారా కానీ, ఇతర స్పెషల్ గ్రాంట్ ద్వారా ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ మోహనరావు, ప్రత్యేక అధికారులు డీసీఓ వీరాచారి, జిల్లా మత్స్యశాఖ అధికారి గాలి దేముడు, కొల్లిపర మండల తహశీల్దారు సిద్ధార్ధ, ఎంపీడీవో విజయలక్ష్మీ, రెడ్ క్రాస్ జిల్లా ఛైర్మన్ రవి వడ్లమాను, వైస్ ఛైర్మన్ పి.రామచంద్ర రాజు, వ్యవసాయ, వైద్యారోగ్య, అధికారులు పాల్గొన్నారు.

బుడమేరు ముంపు బాధితులు సురక్షిత ప్రాంతాలకు

డి.ఈ సూర్యభరత్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బుడమేరులో వరద నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్నందున మరో 4, 5 గ్రామాల ప్రజలను కూడా వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా రుద్రపాక, జొన్నపాడు, నందివాడ, ఇలపర్రు, గాజులపాడు గ్రామాల్లోని 500 మంది ప్రజలను వెంటనే ప్రత్యేకమైన బస్సులు, ట్రాక్టర్లు ఏర్పాటు చేసి పునరావాస కేంద్రాలైన వికెఆర్ఎవిఎన్ వి కళాశాల, బైపాస్‌లో ఉన్న బర్న్‌బాన్ శాంతి ఆశ్రమానికి తీసుకొని రావాలన్నారు. గుడివాడ ఆర్డిఓ పి పద్మావతి, తహసిల్దార్ మల్లిక, ఎం.పిడిఒ సంగీతరావు, నారాయణస్వామి, తదితర అధికారులు పాల్గొన్నారు.

వరద బాధితుల సేవలో ఫీనిక్స్ గ్రీన్ వ్యాలీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు ఫీనిక్స్ గ్రీన్ వ్యాలీ సంస్థ నిరంతర సహాయం అందిస్తోంది. వరద తాకిడితో సర్వస్వం కోల్పోయిన వారికి కనీస అవసరాలైన ఆహారం, తాగునీరు అందజేస్తున్న ఫీనిక్స్ గ్రీన్ వ్యాలీ సంస్థ.. తమ సేవలను కొనసాగిస్తూ, రూరల్ మండల పరిధిలోని రెండు గ్రామాల నుంచి పాలను సేకరించి వరద బాధితులకు ఉచితంగా పంపిణీ చేసింది. ఫీనిక్స్ గ్రీన్ వ్యాలీ సీఎండీ నాగ భాస్కరరావు మానికొండ సారథ్యంలో ఆ సంస్థ ప్రతినిధులు మంగళాపురం, సీతారాంపురం గ్రామాల్లోని పాడి రైతుల ఇళ్లకు వెళ్లి.. దాదాపు 200 లీటర్ల పాలను గ్రామస్తులు ఉచితంగా అందించగా, మరో 350 లీటర్ల పాలను ఫీనిక్స్ గ్రీన్ వ్యాలీ సంస్థ కొనుగోలు చేసింది.

వరద బాధితులకు హెచ్‌సిసిబి సాయం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో సంభవించిన వినాశకరమైన వరదలకు ప్రతిస్పందనగా, హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ (హెచ్‌సిసిబి) బాధితులకు అవసరమైన సహాయాన్ని అందించడానికి వనరులను సమీకరించింది. వరద సహాయ బాధితులకు తాగునీటిని అందించడానికి రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌తో కలిసి హెచ్‌సిసిబి పని చేసింది. కమ్యూనిటీ బెటర్‌మెంట్ కోసం కొనసాగుతున్న నిబద్ధతలో భాగంగా, హెచ్‌సిసిబి ఒక్కొక్కటి 1000 మిల్లీ లీటర్ల పరిమాణం కలిగిన 60 వేల కిన్లీ వాటర్ బాటిళ్లను ఏపీ స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్‌కు సరఫరా చేసింది.

డిప్యూటీ సీఎం పవన్‌కు సర్పంచ్‌ల సంఘం ధన్యవాదాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): డిప్యూటీ సీఎం పవన్‌కు సర్పంచ్‌ల సంఘం ధన్యవాదాలు తెలిపింది. వరదలో దెబ్బతిన్న గ్రామపంచాయతీలకు రూ.4కోట్లు ప్రతి గ్రామపంచాయతీకి లక్ష ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఏపీ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు చిలకలపూడి పాపారావు మాట్లాడుతూ ఈ విపత్తుకు తమ వంతుగా ఒక నెల గౌరవ వేతనం రూ.3వేలు ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పంచాయతీ పరిషత్(న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, అధికార ప్రతినిధి గల్లా తిమోతి, తదితరులు పాల్గొన్నారు.

నందమూరి నగర్ భారతమాత కాలనీకి సహాయక చర్యలు అందించండి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బుడమేరు వరద ఉధృతికి అజిత్‌సింగ్ నగర్‌లోని నందమూరి నగర్ భారతమాత కాలనీ వాసులకు వరద సహాయ చర్యలు సక్రమంగా అందడంలేదనిన ఆ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో మొత్తం ఏడు రోడ్లు ఉండగా, కేవలం ఒక్క రోడ్డుకే సహాయ చర్యలు పరిమితంకావడంపై స్థానికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే తాము పూర్తిగా నీటమునిగామని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆదుకోకపోతే తమ పరిస్థితి ఏంటని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వరద బాధితులకు అన్ని రకాల నిత్యావసరాలు, ఆహారం, తాగునీరు, మందులు సరఫరా చేస్తుండగా, తమకు మాత్రం అందడంలేదని వాపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి నందమూరినగర్ భరతమాత కాలనీలోని ఏడు రోడ్లలోని బాధితులకు సహాయక చర్యలు అందించాలని కోరారు.

క్రిస్టల్ 4కె డైనమిక్ టీవీని ప్రవేశపెట్టిన శామ్‌సంగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, క్రిస్టల్ 4కె డైనమిక్ టీవీని రూ.41990ల ప్రారంభ ధరతో పరిచయం చేసింది. 2024 క్రిస్టల్ 4కె డైనమిక్ టీవీ 4కె అప్‌స్కేలింగ్, ఎయిర్ స్లిమ్ డిజైన్, డైనమిక్‌క్రిస్టల్ కలర్, మల్టీ వాయిస్ అసిస్టెంట్, క్యూ-సింఫనీ, క్రిస్టల్ ప్రాసెసర్ 4కె వంటి అధునాతన సాంకేతికతతో పాటు లైఫ్‌లైక్ విజువల్స్ అందించేందుకు ఇతర ఫీచర్లతో వస్తుంది. కొత్త 2024 క్రిస్టల్ 4కె డైనమిక్ టీవీ క్రిస్టల్ ప్రాసెసర్ 4కె, 4కె డిస్‌ప్లే బ్రిలియన్స్‌కు సరిపోయేలా మాస్టర్‌ఫుల్ 4కె అప్‌స్కేలింగ్ ఫీచర్ ఇందులో చేర్చడం వలన చిత్ర నాణ్యత మరింత అద్భుతంగా ఉంటుంది. దీని డైనమిక్ క్రిస్టల్ కలర్ టెక్నాలజీ రంగుల జీవితకాల వైవిధ్యాలను అందిస్తుంది.

టి కేర్‌ను పరిచయం చేసిన టొయోటా కిర్లోస్కర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్)/గుంటూరు: తమ కస్టమర్లకు సంపూర్ణ యాజమాన్య అనుభవాన్ని అందించడానికి ఉద్దేశించిన వినూత్న కార్యక్రమం టి కేర్ టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) పరిచయం చేసింది. టి కేర్ ఒకే బ్రాండ్ క్రింద, విలువ ఆధారిత ప్రతిపాదనతో అనేక రకాల మద్దతులను అనుసంధానిస్తుంది. కస్టమర్‌తో చేసే ప్రతి సంభాషణ విశ్వసనీయత, నాణ్యత, అసాధారణమైన సంరక్షణ అనే టొయోటా యొక్క ప్రధాన విలువలను ప్రతిబింబిస్తుందని నిర్ధారిస్తుంది. కస్టమర్ సెంట్రిక్ విధానం ద్వారా నడిచే టి కేర్, కస్టమర్ ఆనందాన్ని మెరుగుపరచడానికి, దీర్ఘకాలిక సంబంధాలను పెంపొందించడానికి కంపెనీ అంకితభావాన్ని ప్రదర్శిస్తూ సమగ్రమైన సేవలను అందిస్తుంది. ప్రీసేల్స్ నుండి ఆఫ్టర్ సేల్స్, పునః కొనుగోళ్ల వరకు ప్రతి దానిని కవర్ చేస్తూ, టి కేర్ ఈ ఆఫర్‌లను ఒక ఏకీకృత బ్రాండ్‌తో అనుసంధానిస్తుంది.

ఏపీ, తెలంగాణలో వరద ప్రభావిత వినియోగదారులకు సహాయక చర్యలు ప్రకటించిన వి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వరదల కారణంగా ఏర్పడిన అంతరాయాల వల్ల ప్రభావితమైన వినియోగదారులకు తోడ్పాటునిచ్చేందుకు వి కట్టుబడి ఉంది. ప్రజలు కనెక్టెడ్‌గా ఉండటం, ముఖ్యమైన సమాచారానికి యాక్సెస్ పొందడం కీలకమని గుర్తించి వి ఈ దిగువ పేర్కొన్న చర్యలు ప్రకటించింది. ప్రీపెయిడ్ వినియోగదారులకు వి రోజుకు 1 %+డీ% ఉచిత మొబైల్ డేటా, 10 నిమిషాల లోకల్, ఎస్‌టీడీ అవుట్‌గోయింగ్ కాల్స్‌ను ఆఫర్ చేస్తోంది. ఈ ప్రయోజనాల వాలిడిటీ 5 రోజుల ఉంటుంది. పోస్ట్‌పెయిడ్ వినియోగదారులకు కోసం బిల్లు చెల్లింపు గడువు తేదీలను 7 రోజుల పాటు పొడిగిస్తున్నట్లు వి ప్రకటించింది.ఈ చర్యలు తక్షణం అమల్లోకి వస్తాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లోని నిర్దిష్ట కస్టమర్లకు వర్తిస్తాయి.

2024 చివరి నాటికి 13 బిలియన్ డాలర్ల ఎగుమతులు అధిగమించేలా చేస్తున్న అమెజాన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈ ఏడాది చివరి నాటికి భారతదేశం నుండి సమ్మిళిత ఈ-కామర్స్ ఎగుమతులలో వేలాది భారతీయ వ్యాపారాలు 13 బిలియన్ డాలర్లను అధిగమించే ప్రయాణంలో ఉన్నట్లు ప్రకటించింది. అమెజాన్ ఎక్స్‌పోర్ట్స్ డైజెస్ట్ 2024ను ఆవిష్కరించింది. అమెజాన్ యొక్క ప్రధాన ఇ-కామర్స్ ఎగుమతుల కార్యక్రమం, అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ 2015లో ప్రారంభించబడింది. గత తొమ్మిదేళ్లలో 1.50 లక్షల ఎగుమతిదారులు ఈ కార్యక్రమంలో భాగమయ్యారు. ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు 40 కోట్లకు పైగా 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులను విక్రయించారు.

సాల్వ్ ఫర్ టుమారో గ్రాండ్ ఫినాలే ఫైనల్.. 10 జట్లను వెల్లడించిన శామ్‌సంగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): శామ్‌సంగ్ ఇండియా తన ఫ్లాగ్‌షిప్ సీఎస్ఆర్ ప్రోగ్రామ్ 2024లో సాల్వ్ ఫర్ టుమారో ఫైనల్లో పాల్గొనే టాప్ 10 టీమ్‌లను ప్రకటించింది. అక్కడ వారు తమ ప్రత్యేకమైన ఆలోచనలను శామ్‌సంగ్ నాయకత్వం, ఇతర కీలక పరిశ్రమ నాయకులతో కూడిన గ్రాండ్ జ్యూరీకి అందజేస్తారు. షార్ట్‌లిస్ట్ చేయబడిన జట్లు అస్సాంలోని గోలాఘాట్, కమ్రూప్ రూరల్, రాజస్థాన్‌లోని ఝలావర్, కర్ణాటకలోని ఉడిపి, ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌తో సహ దేశంలోని కొన్ని మారుమూల ప్రాంతాల నుండి వచ్చాయి. ఈ 20 బృందాలకు ప్రోటోటైప్‌లను రూపొందించినందుకు మొత్తం రూ. 20 వేల గ్రాంట్‌లతో రివార్డ్ చేయబడింది. అదనంగా, పాఠశాల ట్రాక్ టీమ్‌లు గెలాక్సీ ట్యాబ్‌లను అందుకున్నాయి. షార్ట్ లిస్ట్ చేసిన యూత్ ట్రాక్ టీమ్‌లకు సరికొత్త శామ్‌సంగ్ గాలక్సీ ల్యాప్‌టాప్‌లు అందించబడ్డాయి.

జలదిగ్బంధంలోనే జీలగలగండి కాలనీ

విశాలాంధ్ర-ఘంటసాల : సుమారు పది రోజులుగా వరద నీటిలో నానుతున్న ఇప్పటి వరకు పట్టించుకున్న నాధుడే లేడంటూ యండకుదురు పంచాయతీ శివారు జీలగలగండి కాలనీకిలోని ఇందిరమ్మ, జగనన్న కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ఇళ్ల చుట్టూ నీరు చేరి మోకాళ్ల లోతు నీళ్లల్లో ఎలాంటి విషపురుగులు కరుస్తాయో అంటూ భయపడుతూ దోమలతో అల్లాడి పోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వరద నీరు తగ్గకపోవడంతో కనీసం పిల్లలను కూడా పాఠశాలలకు పంపించలేని దుస్థితి నెలకొందని, మహిళల పరిస్థితి అయితే చెప్పలేని విధంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరదలో చిక్కుకుని సుమారు పది రోజులు గడుస్తున్న అధికారులు కాని, ప్రజా ప్రతినిధులు కాని పట్టించుకున్న పాపాన పోలేదంటూ వాపోయారు.

సీఎం సహాయనిధికి 1.10 లక్షల విరాళం

విశాలాంధ్ర-కూచిపూడి : ఎన్టీఆర్ జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో వరద బాధితుల సహాయార్థం సీఎం సహాయనిధికి రూ.1.10 లక్షల చెక్కును ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి శుక్రవారం పరుచూరి సేవా సమితి తరఫున అందజేశారని, సీపీఐ పామర్రు నియోజకవర్గ ఆహ్వానితులు, పరుచూరి సేవా సమితి ఉపాధ్యక్షులు పరుచూరి అజయ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో పరుచూరి సేవా సమితి అధ్యక్షులు పరుచూరి శ్రీనివాసరావు, కార్యదర్శి పరుచూరి రాజేంద్రప్రసాద్, సభ్యులు పరుచూరి శివ, పరుచూరి చైతన్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

చవితి పందిళ్లకు అనుమతి తప్పనిసరి : సీఐ

విశాలాంధ్ర-మచిలీపట్నం : వినాయక చవితి పందిళ్లకు అనుమతి తప్పనిసరని ఆర్‌పేట సిఐ కే ఏసుబాబు అన్నారు. శుక్రవారం స్థానిక రాబర్ట్ సన్ పేట పోలీస్ స్టేషన్లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీ నిర్వాహకులు ఆయా పరిధిలోని పోలీస్ స్టేషన్లో కచ్చితంగా అనుమతులు తీసుకోవాలని ఆయన అన్నారు.

వినాయక ఉత్సవ కమిటీలతో ఎస్ఐ భేటీ

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: వినాయక చవితి ఉత్సవాలు ఎదుటి వారికి ఇబ్బందులు కలుగకుండా నిర్వహించుకోవాలని ఎస్ఐ ఎన్ వివి సత్యనారాయణ సూచించారు. స్థానిక గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్ లో శుక్రవారం మండలంలోని వినాయక ఉత్సవ కమిటీల సభ్యులతో మాట్లాడుతూ పెద్ద శబ్దాలతో లౌడ్ స్పీకర్లను వినియోగించకూడదన్నారు. వినాయక ఉత్సవ కమిటీ వారు ముందుగానే పోలీసు అనుమతి తీసుకోవాలని ఆయన తెలిపారు. అలాగే రోడ్డుపై రాకపోకలకు అంతరాయం కలగకుండా విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి : సీఐ.

విశాలాంధ్ర-కంచికచర్ల: వినాయక చవితి ఉత్సవాలకు విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలని, ఎదుటి వారికి ఇబ్బందులు కలుగకుండా నిర్వహించుకోవాలని సీఐ చవాన్ సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం సీఐ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్స వాలు ఎదుటి వారికి ఇబ్బందులు కలుగకుండా నిర్వహించుకోవాలని సీఐ చవాన్ ప్రజలకు సూచించారు.

సంతూర్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ 2024కు దరఖాస్తులు

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: విప్రో కన్స్యూమర్ కేర్, విప్రో కేర్స్‌ల చొరవతో సంతూర్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ ఇప్పుడు 2024 విద్యా సంవత్సరానికి దరఖాస్తులను స్వీకరిస్తోందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. 12వ తరగతి పూర్తి చేసిన తర్వాత ఉన్నత విద్యను అభ్యసించడానికి అవసరమైన ఆర్థిక సాయాన్ని అందించడంతో వెనుకబడిన ఆర్థిక నేపథ్యాల యువతు లకు సాధికారత కల్పించేందుకు ఈ కార్యక్రమం రూపొందించారన్నారు. ఈ సంవత్సరం, సంతూర్ స్కాలర్‌షిప్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక మరియు ఛత్తీస్‌గఢ్ అంతటా 1,500 అర్హతగల బాలికలకు మద్దతు ఇస్తుందన్నారు. స్కాలర్‌షిప్ ట్యూషన్ ఫీజులు, ఇతర యాదృచ్ఛిక ఖర్చులను ఇది కవర్ చేస్తుందన్నారు. తద్వారా స్కాలర్‌షిప్ గ్రహీతలు ఆర్థిక పరిమితుల భారం లేకుండా వారి చదువులపై దృష్టి పెట్టే అవకాశం కల్గిస్తుందన్నారు. అర్హత ప్రమాణాలుగా స్థానిక ప్రభుత్వ పాఠశాల నుండి 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాల/జూనియర్ కళాశాల నుండి 12వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. 2024-25లో మొదలైన పూర్తి-సమయం గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లో తప్పనిసరిగా నమోదు చేయబడి ఉండాలన్నారు. ఎంపిక చేయబడిన విద్యార్థులు తమ అధ్యయన కోర్సును పూర్తి చేసే వరకు సంవత్సరానికి రూ.24 వేలు అందుకుంటారన్నారు. స్కాలర్‌షిప్ ట్యూషన్ ఫీజులు లేదా ఇతర విద్యా ఖర్చులను కవర్ చేయడానికి ఉపయోగించవచ్చన్నారు. దరఖాస్తు చేయడానికి చివరి తేదీ సెప్టెంబర్ 25గా తెలిపారు. దరఖాస్తు ఫారమ్‌లను ఆన్‌లైన్‌లో పూరించవచ్చు లేదా www.santoorscholarships.com నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు.

బంటుమిల్లి కెనాల్‌కు పొంచి ఉన్న ప్రమాదం

పెరుగుతున్న వరద.. అప్రమత్తం చేసిన కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర-పెడన : బంటుమిల్లి కాలువ సమీపంలోని సాతులూరు ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టర్ లంకలకలవగుంటలోని బంటుమిల్లి కాలువను పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్‌తో కలసి పరిశీలించారు. కాలువలో వరద ప్రవాహం గురించి వివరాలను కలెక్టర్ జలవనుల శాఖ డి ఈ సూర్య భరత్‌ను అడిగారు. డిఈ సమాధానం చెబుతూ బుడమేరు నుండి వరద నీరు వస్తుందని, ప్రస్తుతం 600 క్యూసెక్కులు ప్రవహిస్తోందన్నారు. ఇప్పటికే కాలువ నిండిపోయిందన్నారు. వరద ఉధృతి మరో 200 క్యూసెక్కులు పెరిగే అవకాశం ఉందని దీంతో చుట్టుపక్కల ఉన్న వరి పంట పొలాలు గురవుతాయన్నారు. ఈ పర్యటనలో మచిలీపట్నం ఆర్డీఓ ఎం వాణి, బంటుమిల్లి తహసీల్దారు పూర్ణచంద్రరావు, జల వనరుల శాఖ డి ఈ సూర్య భరత్, డ్రైనేజీ డి ఈ మురళి తదితర అధికారులు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : వరద ఉధృతికి వత్సవాయి మండలం, పాత వేమవరం, పెనుగంచిప్రోలు మండలం ముచ్చింతాలలో రోడ్లు వరదకు కొట్టుకుపోగా స్థానిక నేతలు మరియు అధికారులతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే శ్రీరామం తాతయ్య కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. 24 గంటల్లో పనులు పూర్తి చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేస్తామని తాతయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల. సీతారామయ్య, సీపీఐ నాయకులు మాజీ ఎంపిపి పొన్నం నసింహారావు. రైతు సంఘం అధ్యక్షులు పద్మాల వెంకటేశ్వర రావు.మండల తెలుగు యువత నాయకులు మాదినేని వెంకట్రావు, తోట్టెంపుడి. మురళి, పొన్నం బాలాజీ, అధికారులు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యావసరాలు

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విజయవాడ వరద ముంపు బాధితులకు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ శుక్రవారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. స్థానిక 16 డివిజన్లోని 1500 కుటుంబాలకు 25 కేజీల బియ్యం, గోధుమపిండి, పంచదార, ఆయిల్, పసుపు, ఉప్పు, కారం, కందిపప్పు లాంటి నిత్యవసరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా విజయవాడ ను వరద ప్రభావితం చేసింది అన్నారు. ఆరోగ్యం, ఫుడ్ పరంగా బాధితులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా చూడాలని ముఖ్యమంత్రి సూచించారని, సీఎం ఆదేశాలతో ప్రజా ప్రతినిధులు, అధికారులు సహాయం అందిస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో సీఎం చంద్రబాబు సహాయక చర్యలు అందిస్తున్నారని తెలిపారు. ఇలాంటి సమయంలో బాధితులకు తామున్నామని టిడిపి ప్రభుత్వం తరపున తాము కూడా సహాయక చర్యల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలోపల్లెంటి సునీల్ చౌదరి (చిత్తూరు అబ్జర్వర్), ముత్తు రవి, రత్న రమేష్ (టిడిపి 16వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు), టిడిపి నేత గద్దె క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వరదబాధితులకు కూటమి నేతల సాయం

విశాలాంధ్ర-వీరులపాడు: వరదబాధితుల సహాయార్థం వారికి బోజన సదుపాయాలు అందించటం కోసం వీరులపాడు మండలం జుజ్జూరులో కూటమి నేతల ఆధ్వర్యంలో సుమారు వెయ్యిమందికి సరిపడ బిర్యాని ని తయారు చేయించారు. తయారు చేసిన బిర్యానిని పాకింగ్ చేసి వాటర్ బాటిల్లతో పంపిణీకి సిద్ధమయిన వాహనాలను మండల తహశీల్దార్ రాజకిషోర్ శుక్రవారం ప్రారంభించారు. ఏటిపట్టు గ్రామాలైన చిలుకూరు, ఆత్కూరు, మున్నలూరు, మోగులూరు గ్రామాలలో వరదబాధితులకు అందజేయనున్నట్లు కూటమి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు కాపా రాంబాబు, విష్ణు,శేషు, జనసేన నాయకులు వరకుమార్, కోటయ్య, బిజెపి నాయకులు కణితి సుబ్బారావు, జోగా తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టంపై ప్రణాళికను సిద్ధం చేయండి

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండల పరిధిలోని వరి పంట పొలాల పంట నష్ట అంచనాలు వేయుటకు ఇన్చార్జి మండల రెవెన్యూ అధికారి బి.కనకదుర్గ మరియు మండల వ్యవసాయ అధికారి ఎల్. సునీల్ సమక్షంలో గ్రామస్థాయిలో శుక్రవారం బృందాలను ఏర్పాటు చేసారు. వర్షాలతో 33 శాతం పై బడి పంట నష్టం జరిగిన ప్రతి రైతు పేర్లను జాబితా నందు పొందుపరచాల్సిం దిగా గ్రామస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రక్రియ మొత్తం ఈనెల 10వ తారీఖు లోపల పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

రోడ్డుకు గ్రామస్తుల మరమ్మతులు

విశాలాంధ్ర-పమిడిముక్కల: మామిళ్ళపల్లి శివారు పోతురాజుమాలపల్లి, గంద్రపు వాని గూడెం కి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రహదారి నడువటకు కూడా దారి లేకపోవడంతో గ్రామస్థులు ఆ రహదారి నీ బాగుచేసుకుంటున్నారు. వర్షపు నీరు పోవుటకు దారులు చేసి కాలిబాట వేసుకున్నారు. ఇప్పటికైన అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి శాశ్వితంగా రహదారి వేయాలని సదరు గ్రామస్థులు కోరుతున్నారు.

మానవ సేవయే మాధవ సేవ

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట: వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి నిరాశ్రయులైన కుటుంబాలకు దహించు అగ్ని వ్యవస్థాపకులైన డా. బిషప్. థామస్ పరామర్శించి మనోధైర్యం కలిగించి సింగ్ నగర్. అయోధ్య నగర్. బూడిమెరు వంతెన పరిసర ప్రాంత ప్రజలకు సుమారు 500 మందికి నిత్యావసర వస్తువులు సుమారు ఒక్కరికి 4000 రూపాయల విలువ గలిగినవి అనగా బియ్యం పప్పు, పంచదార టీ పొడి, ఉప్పు, కారం, ఆయిల్, దుప్పట్లు, మరియు ఇతర టాయిలెట్ సామాగ్రిని అందజేసియున్నారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ చైర్మన్ అయిన పెరికెలా క్రిస్టోఫర్ స్థానిక సంఘ కాపారులు పాస్టర్ జోసెఫ్ అలెక్స్, పాస్టర్ ఆనంద్ సునీల్, బ్రదర్ ఆశీర్వాదం పాల్గొన్నారు. దహించు అగ్ని మినిస్ట్రీ సిస్టర్ కరిష్మా ప్రైజీ కార్యక్రమం ను నడిపించారు.

వరద బాధితులకు ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్ సాయం

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్: స్థానిక తాడిగడపలోని ద ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్ ఆధ్వర్యంలో, అకాడమీ డైరెక్టర్ నాగిశెట్టి సుబ్రహ్మణ్యేశ్వరరావు, అకాడమీ స్టూడెంట్స్, పేరెంట్స్, దాతల సహకారంతో విజయవాడ పరిసర ప్రాంతాలైన పెద్దపులి పాక, యనమలకుదురు, రామలింగేశ్వర నగర్, కృష్ణలంక మరియు లంక గ్రామాల పరిసర ప్రాంతాలలోని వరద బాధితులకు భోజనం, తాగునీరు, బియ్యం, పళ్ళు, బిస్కెట్లు, బట్టలు, 600 దుప్పట్లు, దోమల నివారణ మందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమ డైరెక్టర్ అండ్ చీఫ్ కోచ్ నాగిశెట్టి సుబ్రహ్మణ్యేశ్వర రావు, షూటర్స్ భార్గవ్ రానా, హృతిక్ హేమంత్ రెడ్డి, మురారి, అక్బర్ బాషా, మోక్షిత్ రెడ్డి, ధరణి ధర్, ఆశ్రిత్ నేరెళ్ల, యోక్షిత్ రెడ్డి, ఇషాన్ నేరెళ్ల, అక్షయ్ దాయం, తన్యుసి రంగి, ధరణి ఐశ్వర్య, తమన్యు సిరంగి, మెంగు మోక్షిత్, పావులూరి ప్రజ్ఞ, కాగిత విద్యావల్లి, కాగిత కుసుమవల్లి, చందక భువన్ తేజ్, పాల్గొన్నారు.

CHANGE OF SURNAME

I, Shalini Kanaparthi (Old name) D/o.Kanaparti Mohana Rao, resident of Flat No.103, Renuka Towers, H.No.12-468/3, Opp.Siri Green Jewel Apartment, Tadepalli, Guntur District-522501, AP. I have changed my surname as **SHALINI KANAPARTI** (New name). Hereafter my name is known as **SHALINI KANAPARTI** D/o. Kanaparti Mohana Rao

పత్రికా ప్రకటన

సాధ్వీ కన్‌స్ట్రక్షన్ మరియు ఇంజనీరింగ్ వారి సంజాయిషీ ప్రకారము తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ అయిన సాధ్వీ కన్‌స్ట్రక్షన్ మరియు ఇంజనీరింగ్, ఆఫీసు డోర్ నెం. 6-165, సన్ షైన్ క్యాజిల్ అపార్ట్‌మెంట్, రామవరప్పాడు డొంక రోడ్డు, హెచ్.పి. గ్యాస్ కంపెనీ ఎదురుగా, రామవరప్పాడు, విజయవాడ రూరల్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన శ్రీ **వెజ్జు సోంబాబు 28-08-2024వ తేదీ మధ్యాహ్నం సుమారు 3.30ని.లకు** పి.బి. సిద్ధార్థ ఆర్ట్ అండ్ సైన్స్ కాలేజీ వద్ద దిగువ తెలిపిన డాక్యుమెంట్ల యొక్క ఒరిజనల్ దస్తావేజులకు ఫోటోస్టాట్ తీయించుటకు సమీప ఫోటోస్టాట్ షాప్ వద్దకు వెళ్ళి జిరాక్సులు తీయించుకుని తొందరలో వెళ్లిపోయినారు. సదరు మా క్లయింట్ ఆఫీసుకు వెళ్ళిన తరువాత చూసుకొనగా సదరు ఒరిజనల్ దస్తావేజుల సంచి ఫోటోస్టాట్ షాప్ వద్ద మిస్ అయినట్లుగా గ్రహించినారు. సదరు మా క్లయింట్ మరలా సదరు ఫొటోస్టాట్ షాప్ వద్ద విచారించగా ఒరిజినల్ దస్తావేజుల సంచి గురించి ఎటువంటి సమాచారము తెలియరాలేదు. సదరు సంచి నందు జాయింట్ సబ్ రిజిస్ట్రార్, నున్న వారి వద్ద రిజిస్టర్ కాబడిన డా.నెం. **299/2023**, డా.నెం. **298/2023**, డా.నెం. **297/2023**, డా.నెం. **2312/2023**, డా.నెం. **2313/2023** ఒరిజినల్ దస్తావేజులు కలవు. కావున సదరు ఒరిజినల్ దస్తావేజులు గల సంచి ఎవరికి అయినా దొరికిన యెడల మా క్లయింట్‌కు పైన తెలిపిన చిరునామాకు పంపినా, అప్పగించినా తగిన పారితోషకం ఇవ్వబడును. అట్లు కాకుండా పైన తెలిపిన దస్తావేజులను ఎవరైనా అన్యాక్రాంతము లేదా క్రయ విక్రయ ప్రయత్నము లేదా ఏదైనా చట్ట వ్యతిరేక చర్యలు జరిపిన యెడల అట్టి వాటికి మా క్లయింట్ బాధ్యులు కారు మరియు అట్టి వారిపై తగు చట్టపరమైన చర్యలు తీసుకోబడునని ఈ ప్రకటన ద్వారా తెలుపటమైనది.

గరిమెళ్ళ దైవ ప్రసాద్, అడ్వకేట్,
మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్
సి.హెచ్.ఉమా మహేశ్వర రెడ్డి, జి.లావణ్య,
న్యాయవాదులు, **527**, అమరావతి ఐకన్,
తాడేపల్లి, బైపాస్, గుంటూర్-**522501**.

మున్సిపల్ కార్మికులకు జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర -మచిలీపట్నం : పారిశుద్ధ్యకార్మికుల పడుతున్న ఇబ్బందుల విషయమై నగర కమిషర్ సిహెచ్ వివి ఎస్ ఎస్ రాజునీ ఏఐటీయూసీ, సీఐటీయూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శుక్రవారం కలిశారు. పారిశుద్ధ్య కార్మికులకు ఒకటవ తేదీన అందాల్సిన జీతాలు నేటి వరకు అంద పోవడంతో పారిశుద్ధ్య కార్మికుల ఆందోళనలో ఉన్నారని అన్నారు. వినాయక చవితి పండుగ ఉండడంతో వీరికి చేతిలో చిల్లిగవ్వకూడ లేకపోవడంతో చాలా బాధగా ఉందని, విజయవాడ పరిసర ప్రాంతాలలో అధిక వర్షాలు కురవడంతో ఆ ప్రాంతాన్ని శుభ్రపరిచేందుకు డిప్యూటేషన్ మీద 185 మంది కార్మికులను మచిలీపట్నం నుండి విజయవాడకు పంపారని, విజయవాడ నగరంలో కార్మికులకు సరైన సదుపాయాలు లేవని అన్నారు. ఈ విషయమై ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు కమిషనర్ అడగగా జీతాలకు సంబంధించిన విషయమై సంబంధిత అకౌంటెంట్ అధికారులను పిలిచి వివరణ అడిగి త్వరితగతిన కార్మికుల జీతాల సమస్య పరిష్కరిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. డిప్యూటేషన్ మీద విజయవాడ వెళ్లిన కార్మికులకు ఒక్కొక్కరికి రూ.300 చొప్పున అందజేయాలని నాయకులు విజ్ఞప్తి చేయగా దానికి కమిషనర్ స్పందించి కార్మికుల సమస్య కూడా పరిష్కరించే దిశగా రోజువారీ ఖర్చుల నిమిత్తం ఒక్కొక్క కార్మికుడికి రూ.100 చొప్పున అందించేలా కమిషనర్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు, మున్సిపల్ వర్కర్స్ కార్యదర్శి ఏఐటీయూసీ నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు, మోదుమూడి నాగరాజు, శివకుమార్, సిఐటియు నాయకులు బురా సుబ్రమణ్యం, సిహెచ్ జయరావు పారిశుద్ధ్య కార్మికుల నాయకులు కమిషనర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

రైతులకు అండగా సీపీఐ

విశాలాంధ్ర-తిరువూరు: చింతలపాడు, సురవరం, రోలుపాడు గ్రామాల్లో వరద ఉధృతికి నష్టపోయిన మిర్చి, వరి, పత్తి పంట పొలాలను సీపీఐ నాయకులు పరిశీలించారు. రైతుల సీపీఐ అండగా ఉంటుందని వ్యవసాయ కార్మిక సంఘ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు వెంకటేశ్వరరావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్‌మీరా రైతులకు భరోసా ఇచ్చారు. నష్టపోయిన పత్తి, మిర్చి పంట నష్టపోయిన రైతులకు రూ.50వేల నష్టపరిహారాన్ని అందజేయాలని కోరారు. వరి పంట నష్టపోయిన రైతులకు తక్షణమే రూ.30 వేలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నష్టపోయిన రైతులు వై వెంకట్ రెడ్డి,వి నాగయ్య, వెంకటేశు, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ : నందివాడ మండలంలో వరద ముంపు గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వరద ముంపునకు గురైన లోతట్టు ప్రాంతాలైన చిన్నలింగాల, పెద్దలింగాల, పుట్టగుంట, చేదుర్తిపాడు ఒద్దులు మేరక, రామపురం, కుదరవల్లి, ఇల్లపర్రు, తదితర లోతట్టు ప్రాంతాలను రాము సందర్శించి స్వయంగా ప్రజల వద్దకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారిణి పద్మావతి, నందివాడ మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, తదితర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రేపూడిలో పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర-ఏ కొండూరు : వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో డ్రైనేజీలు పొంగి వీధుల్లో మురుగనీరు అక్కడక్కడ నిలిచి ఉండటంతో ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ముందు జాగ్రత్త చర్యగా రేపూడిలో సర్పంచ్ వజ్రాలసత్యవేణి బ్రహ్మానందరెడ్డి ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ఆరోగ్య సిబ్బందితో కలిసి శుక్రవారం పారిశుద్ధ్య పనులను చేపట్టారు. ప్రతి వీధికి తిరిగి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో డ్రైనేజీలలో బ్లీచింగ్ చల్లించి వరదలతో అక్కడక్కడ పేరుకుపోయిన చెత్త చదరాన్ని తొలగించారు.

డ్రైన్లను పరిశీలించిన కాగిత కృష్ణ ప్రసాద్

విశాలాంధ్ర-గూడూరు : వర్షాలతో దెబ్బతిన్న పంట పొలాలను శుక్రవారం సందర్శించి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది ఆందోళన చెందొద్దని భరోసా కల్పించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను, అధికారులు అందరు సమన్వయ పరుచుకుంటూ, ఎప్పటికప్పుడు పరిష్కరించేలా అన్ని శాఖల అధికారులతో తానూ ఎప్పటికప్పుడు సమీక్షలు జరిపి, అధికారులకు ఆదేశాలు జారీ చేసానని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాకూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు పాల్గొన్నారు..

ముంపు నీరు దిగువకు రాకుండా రైతుల అడ్డుకట్ట

విశాలాంధ్ర-కూచిపూడి : ముంపునకు గురైన పొలాల్లోని నీరు శుక్రవారం తొలగించడానికి వెళ్లిన మొవ్వ రైతులను తాడేపల్లి, కొత్తపల్లి రైతుల అడ్డుకున్నారు. మొవ్వ విద్యుత్ సబ్. స్టేషన్ దాటిన తర్వాత గల రేవడిదొడ్డిలోనిసుమారు 500 ఎకరాల్లో వరి పైరు ముంపులోనే కొనసాగుతోంది. ఈ నీటిని కాలవ ద్వారా దిగువ ప్రాంతానికి పంపించడానికి రొయ్యల ఫ్యాక్టరీ దాటిన తర్వాతపూడిపోయిన పంటబోదును జేసీబీ సాయంతో మట్టి తొలగించడానికి వెళ్లిన మొవ్వ రైతులు మండవ రత్నగిరి, మండవ శ్రీకృష్ణ, పొట్లూరి బ్రహ్మేశ్వర రావు, మండవ కోటేశ్వరరావు, ఈడే నాగేశ్వరరావు, శీలం బాబురావు తదితరులకుదిగువ ప్రాంత రైతులనుంచిప్రతిఘటన ఎదురైంది .దీనితో మొవ్వ రైతులుకుతాడేపల్లికొత్తపల్లి రైతుల మధ్య తీవ్రస్థాయిలోవాదోపవాదాలు జరిగాయి. ఈ ముంపు నీరు తమపొలాల్లోకివస్తాయంటూతాడేపల్లి, కొత్తపల్లి రైతులు గొర్రెపాటి సురేష్, యార్లగడ్డ వీరభద్రరావు, ఏ. బసవేశ్వర రావు,చిన్నబ్బాయి,తుమ్మల రాధాకృష్ణ తదితరులుఆందోళన వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన వివరాలుఫోను ద్వారా సమాచారం తెలుసుకొన్న మొవ్వ తాసిల్దార్ కే మస్తాన్ ప్రస్తుతం వరదల ప్రాంతంలో డ్యూటీలో ఉన్నానని, సోమవారం వచ్చి సమస్యపై దృష్టిసారిస్తానని హామీ ఇచ్చినట్టు తెలిసింది.

పొలాలను పరిశీలించిన ఏవో

విశాలాంధ్ర-పెదపారుపూడి : మోపర్రు, తమ్మలంపాడు, దోసపాడు, వింజనంపాడు తదితర గ్రామాలలో వరదతో వరి పొలాలు మునిగిపోయాయని ఏఓ ఆంజనేయరావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ముంపుకు గురైన వరి పొలాలలోని నీరు బయటకు పోయిన వెంటనే ఒక ఎకరాకు వచ్చి యూరియా 20 కేజీలు, పొటాష్ (ఎం ఓ పి)20 కేజీలు ఎరువుగా వాడుకోవాలని ఆయన రైతులకు సూచించారు. వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటిలో క్లోరిన్ శాతం పరిశీలన

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం మంత్రి పాలెం గ్రామంలో పంచాయతీ పరిధిలోని తాగునీటిలో గల క్లోరిన్ కు సంబంధించిన పరీక్షలను శుక్రవారం నిర్వహించారు. తాగునీటిలో క్లోరిన్ శాతం నిబంధనలకు అనుగుణంగా ఉండదని కార్యదర్శి ఎం.ఎన్.ఎస్.మూర్తి తెలిపారు. కాగా మంత్రి పాలెం లో దోమల నిర్మూలన మందు, కోసూరులో పల్లపు ప్రాంతాల్లోని మురుగునీరు తొలగింపు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

రోడ్లకు మరమ్మతులు

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక పెద్దఎరుకపాడులోని వార్డు వైళ్ళే రోడ్డు గుంతలు పడి రెండేళ్ల నుండి పట్టించుకోక పోవడంతో ఎమ్మెల్యే వెనిగండ్లరాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావులు జన్మభూమికి మనం రుణం తీర్చుకోవలని ఇచ్చిన పిలుపు మేరకు స్పందించిన ఏడు కొండలు రూ.55వేల ఖర్చుతో గుంతలు పూడ్చడం అభినందనీయమాని వార్డు టిడిపి ఇన్‌చార్జి దారపురెడ్డి మణేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోలవెన్ను గోపాలకృష్ణ, దారపురెడ్డి శేషు, గడ్డం దుర్గప్రసాద్,శేషగిరి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నిత్యవసరాల పంపిణీ

విశాలాంధ్ర-చల్లపల్లి : వరద బాధితులకు ఐవీఎం సురేష్ సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. శుక్రవారం మోపిదేవి మండలం బొబ్బర్లంకలో పూర్తిగా వరద నీట మునిగి బయటపడిన 300ల నివాసాలకు చెందిన వరద బాధితులకు, అవనిగడ్డ మండలం పులిగడ్డ శివారు రేగుల్లంక, పరిసర ప్రాంతాలకు చెందిన 200 మంది వరద బాధితులకు చల్లపల్లి మండలం పురిటిగడ్డకు చెందిన ఐవీఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వేములపల్లి సురేష్ ఆర్థిక సహాయం రూ.ఆరు లక్షలతో నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఐవీఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వేములపల్లి సురేష్ సతీమణి, ట్రస్ట్ డైరెక్టర్ వేములపల్లి రోజా పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ విచ్చేసి ఐవీఎం ట్రస్ట్ సహాయాన్ని వరద బాధితులకు అందచేశారు. కార్యక్రమంలో ఐవీఎం డైరెక్టర్ జీ.ప్రసాద్, మోపిదేవి తహసీల్దార్ మేడపాటి శ్రీవిద్య, జడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జునరావు, సీనియర్ నాయకులు సబ్బినేని సుభాష్ చంద్రబోస్, బీజేపీ నియోజకవర్గ కో-కన్వీనర్ తుంగల వెంకటగిరి, జనసేన నాయకులు గుడివాక శివరావు, టీడీపీ మోపిదేవి, ఘంటసాల, అవనిగడ్డ మండలాల అధ్యక్షులు నడకుదుటి జనార్దన్, తుమ్మల చౌదరిబాబు, యాసం చిట్టిబాబు, బొబ్బర్లంక సర్పంచ్ దొప్పలపూడి గంగాభవానీ, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు దొప్పలపూడి జగదీష్, కొక్కిలిగడ్డ సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు, ఎంపీటీసీ దిడ్ల రాణి, టీడీపీ నాయకులు బాల జగన్నాద నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రైతులను ఆదుకుంటాం :ఎమ్మెల్యే మండలి

విశాలాంధ్ర-మోపిదేవి : ఈ-క్రాప్ నమోదు లేకపోయినా పంటలకు నష్ట పరిహారం ఇచ్చేలా రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ నిర్ణయం తీసుకున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం మోపిదేవి మండలం బొబ్బర్లంక గ్రామాన్ని ఆయన పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి వారి అవసరాలు తెలుసుకున్నారు. గ్రామంలోని ఎంపీపీ స్కూల్లో ముంపు నీట మునిగి పాడైన ఫర్నిచరును, మధ్యాహ్న భోజన పథకం వంటగదిలోని సామాన్లను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో వరద బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ బియ్యం, కందిపప్పు, పంచదార, ఆయిల్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని రేషన్ దుకాణం వద్ద ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మేడపాటి శ్రీవిద్య, జడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జునరావు, సీనియర్ నాయకులు సబ్బినేని సుభాష్ చంద్రబోస్, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తుంగల వెంకటగిరి, టీడీపీ మోపిదేవి, ఘంటసాల మండలాల అధ్యక్షులు నడకుదుటి జనార్దన్, తుమ్మల చౌదరిబాబు, బొబ్బర్లంక సర్పంచ్ దొప్పలపూడి గంగాభవానీ, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు దొప్పలపూడి జగదీష్, కొక్కిలిగడ్డ సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు, ఎంపీటీసీ దిడ్ల రాణి, టీడీపీ నాయకులు బాల జగన్నాద నాగేశ్వరరావు, కోనేరు శివ లీలా ప్రసాద్, కోనేరు నాగేశ్వరరావు, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ వంగర శేషగిరి, నాగాయలంక, మోపిదేవి రెడ్ క్రాస్ చైర్మన్లు భోగాది శివ విష్ణువర్ధన్, పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర- పొన్నూరు : మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్ బాబు, డీఈ ఎం.ఏడు కొండలు శుక్రవారం పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించారు. భావనగర్ కాలనీ 1వ వార్డు, డీఆర్‌కే కాలనీ 14వ వార్డు, ఆంజనేయస్వామి గుడి వద్ద, నేతాజీ నగర్ 17వ వార్డు, శాంతినగర్ 19వ వార్డులు పరిశీలించి శానిటేషన్ నిర్వహణపై సిబ్బందికి సూచనలు జారీ చేశారు. వార్డ్ సచివాలయ శానిటరీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పొలాల పరిశీలన

విశాలాంధ్ర-పొన్నూరు: మండలంలో శుక్రవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నున్న వెంకటేశ్వరరావు వ్యవసాయ అధికారులతో కలిసి నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. వెల్లలూరు, మునిపల్లె, బ్రాహ్మణ కోడూ రు, జూపూడి, దోప్పలపూడి, మన్నవ గ్రామాలలో పర్యటించారు. రైతులతో మాట్లాడుతూ.. ఒక ఎకరానికి కార్బనిజం మ్యాంగోజబ్ కలిగి ఉన్న శిలీంద్ర నాశిని మందును 400 గ్రాములు, ఫార్మొలేషన్ నెంబర్ 4తో కలిపి 200 లీటర్ల నీటితో కలిపి పిచికారి చేయాలని సూచించారు.

వరద బాధితులకు సాయం

విశాలాంధ్ర-పెదకాకాని : వరద బాధితులకు తమ వంతు సహాయ సహకారాలు అందించడంలో యువకులు ముందుకు రావాలని ప్రజా కాపునాడు అధ్యక్షులు యర్రంశెట్టి నాగరాజు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కొప్పురావూరు గ్రామానికి చెందిన యువకులు గత వారం రోజులు క్రితం అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షాలకు ఇబ్బందులుపడుతున్న విజయవాడ భవానిపురంలోని వరద బాధితులకు శుక్రవారం స్నాక్స్, బిస్కెట్స్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. పంపిణీ చేసిన వారిలో వెంకటేష్, వంశి, సత్యనారాయణ, గోపి, మనోజ్ కుమార్‌లు ఉన్నారు.

మంచి నీటి పైపులు లీకులు

విశాలాంధ్ర-పొన్నూరు: పట్టణంలో మున్సిపల్ మంచినీటి పైపులు రోజులు తరబడి లీకులు అవటంతో నీరు కలుషితమవుతున్నాయి. 19, 21, 23, 29 వార్డుల్లో పైపుల ద్వారా నీరు వృధాగాపోతున్న సచి వాలయ ఇంజనీరింగ్ సిబ్బంది పట్టించుకోవడంలేదని ప్రజలు శుక్రవారం మీడియా ద్వారా ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టకపోతే నీరు కలుషితమై ప్రాణాంతకర వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు.

వినాయక మండపాలు సిద్ధం

విశాలాంధ్ర- తాడికొండ : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామాలలో మండపాలు సిద్ధమయ్యాయి. ప్రధాన కూడళ్ళు, సెంటర్‌లు, రహదారులలో విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. కులాలు, పార్టీలపరంగా విగ్రహాలను పెడుతున్నారు. చవితి శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారు. వివిధ రంగులు, ఆకారాలలో ఉన్న విగ్రహాలను గ్రామాలకు తరలించారు. విద్యుత్ దీపాలతో మండపాలను అందంగా తీర్చిదిద్దారు. మండలంలో 60కి పైగా విగ్రహాలను వివిధ గ్రామాలలో పెడుతున్నారు.

'సర్వేపల్లి' స్ఫూర్తితో విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఫార్మశి అధ్యాపకులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్ఫూర్తితో విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని రెక్టార్ ఫార్మశి అధ్యాపకులను ప్రొఫెసర్ కె.రత్న శీల కోరారు. స్థానిక హిందూ ఫార్మశి కళాశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం, అసిస్టెంట్ ప్రొఫెసర్ జి.ఇందిరా ప్రియదర్శినిలను కళాశాల యాజమాన్యం మెమొంటోలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం రత్నశీలా మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్ప రచయిత అన్నారు. రష్యాలో భారత రాయబారిగా ఉన్న సమయంలో సంస్కృతంలో ఉన్న ఉపనిషత్తులను ఆంగ్లంలోకి అనువదించారని తెలిపారు. కళాశాల గౌరవ అతిథి డాక్టర్ మన్నవ రాధాకృష్ణ మూర్తి మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి ఆంధ్ర యూనివర్సిటీ, కలకత్తా యూనివర్సిటీ, మైసూర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్‌గా విధులు నిర్వహించి ఆ తరువాత వైస్ ప్రెసిడెంట్‌గా, ప్రెసిడెంట్‌గా తమ విధులను విజయవంతంగా నిర్వహించినట్టు చెప్పారు. ఈ సమావేశానికి కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూధనరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు నూతన బోధన విధానాలుపై అవగాహన పెంచుకుని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మా డి.డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధికి గోపాల్‌రెడ్డి రూ.10 లక్షలు విరాళం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : శర్వాణి ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గోపాల్ రెడ్డి, జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డితో కలిసి శుక్రవారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను తాడేపల్లిలోని వారి గృహంలో కలిసి రూ.10 లక్షల చెక్కును వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించారు. ఈ సందర్భంగా వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు, అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు అహర్నిశలు కృషి చేస్తూ వరద బాధితులకు యుద్ధ ప్రాతిపదికన సహాయం అందించటం హర్షణీయమని కొనియాడారు. మానవతా దృక్పథంతో సినీ రంగ ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వరద బాధితులను ఆదుకోవటం అభినందనీయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఒకరోజు వేతనాన్ని ప్రకటించడం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రూ.6 కోట్లు ఇవ్వడం హర్షణీయమని ప్రశంసించారు. కేంద్ర ప్రభుత్వం వరద వలన వచ్చిన నష్టాన్ని అంచనా వేసి త్వరలో ఆర్థిక సహకారాన్ని అందిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

సాయికృష్ణను సత్కరించిన పల్లా

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: విపత్తుల్లో పార్టీ పిలుపుతో విస్తృత సహాయక కార్యక్రమాలతో ధైర్యంగా ముందు కొచ్చి సత్తాచాటి ప్రజలు కష్టాలలో భాగస్వామ్యం అవడం అభినందనీయమని గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణను రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు దుశ్శాలువాతో సత్కరించారు. వరద సహాయక చర్యలో పాల్గొన్న బృందాలతో రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు ప్రత్యేక సమీక్ష నిర్వహించి అభినందించారు. సాయి కృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలో తెలుగుప్రజల శ్రేయస్సు కోసం పని చేసే పార్టీ టీడీపీ ఒక్కటే అని ఎప్పుడూ విపత్తుల్లో ఉన్నా పార్టీ యువతగా కార్యకర్తలుగా నిత్యం అధినేతకు యువనేతకు అండగా పల్లా శ్రీనివాసరావు నేతృత్వంలో సేవచేసేందుకు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటామని తెలియజేసారు.

పర్యావరణహిత చవితి వేడుకలకు కంకణబద్ధులు కావాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మట్టి గణపతే మహా గణపతి అని ప్రతిఒక్కరూ పర్యావరణహిత వినాయక చవితి వేడుకలకు కంకణబద్ధులు కావాలని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో కోరారు. యువత కాలుష్యరహిత పండుగల నిర్వహణలో ముందుభాగాన ఉండాలని అన్నారు. వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి పెనుముప్పు వాటిల్లుతోందన్నారు. మన భక్తి వల్ల మరొకరికి ముప్పు వాటిల్లడం మంచిది కాదని, ప్రతిఒక్కరూ ఈ చిన్న విషయాన్ని అర్థం చేసుకోవాలని అన్నారు. కనుక వినాయక చవితి పండుగను పర్యావరణహితంగా జరుపుకోవడం ద్వారా భవిష్యత్‌తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణంను అందించగలమని పేర్కొన్నారు.

మధు బాబుకు ఉపాధ్యాయ అవార్డు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : యుడోక్సియా అమెరికా, భారత్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ సంస్థ ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఎకనామిక్స్ విభాగాధిపతి ఆచార్య కడిమి మధుబాబుకు స్థానం లభించింది. ఈ మేరకు యుడోక్సియా సంస్థ నుంచి ప్రశంసాపత్రం ఆయనకు అందింది. యుడోక్సియా సంబంధిత రంగాలకు వారి అసాధారణమైన సహకారానికి అత్యుత్తమ వ్యక్తులను గుర్తిస్తుంది. తన లైఫ్‌టైమ్ ఫెలో మెంబర్‌షిప్, ఇంటర్నేషనల్ రాయల్ గోల్డెన్ అవార్డ్ ద్వారా, యుడోక్సియా వారి నైపుణ్యం ఉన్న రంగాలలో గణనీయమైన ప్రభావం చూపిన వారిని సత్కరిస్తుంది.

లోతట్టు ప్రాంతాలు జలమయం

విశాలాంధ్ర-పెదకాకాని: మండలంలో శుక్రవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షం వలన పలు గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కొన్ని కాలనీలోకి నీరు ప్రవేశించడం వలన ఇళ్లల్లోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. వాహనదారులు రోడ్ల మీద ప్రయాణించాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది.

నిత్యావసర సరకులు పంపిణీ

విశాలాంధ్ర-పెదకాకాని : పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆదేశాల మేరకు పెదకాకాని గ్రామంలోని దర్గా ఏరియాలో అకాల వర్షం కారణంగా నష్టపోయిన 135 కుటుంబాలకు నిత్యవసర సరకులైన బియ్యం 25 కేజీలు, పంచదార 1 కేజీ, కందిపప్పు 1 కేజీ, పామాయిల్ 1 లీటర్, ఉల్లిపాయలు 2 కేజీలు, బంగాళా దుంపలు 2 కేజీలు, శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నెహ్రూనికేతన్‌లో పోషకాహార దినోత్సవం

విశాలాంధ్ర-తెనాలి : సెప్టెంబర్ 1 నుండి 7 వరకు నిర్వహిస్తున్న జాతీయ పోషకాహార వారోత్సవంలో భాగంగా స్థానిక బోస్‌రోడ్డులోని నెహ్రూనికేతన్ పాఠశాలలో శుక్రవారం వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. నెహ్రూనికేతన్ మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ వి దాసరి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆరోగ్యకరమైన జీవనశైలికి సమతుల ఆహారం ప్రాముఖ్యత, పోషకాహార అవసరం ఇత్యాది అంశాలపై అవగాహన పెంచుతూ ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం పలు రకాల పోషకాహారాలను చిన్నారులకు రుచి చూపించారు. ఈ నేపథ్యంలో ఉదయం, మధ్యాహ్నం, రాత్రి వేళల్లో తినవలసిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. పలురకాల కాయగూరలు, ఆకుకూరలు, పండ్లు, గ్రుడ్లు, గోధుమ రొట్టెలు, చిరుధాన్యాలు, బాదం, జీడిపప్పు, అంజీరా వంటి ఎండు ఫలాలు, ఆరోగ్యాన్ని సమకూర్చే పానీయాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో బాలబాలికలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులకు పశువుల మేత అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కృష్ణా నదిలో వరద ఉధృతంగా రావడంతో చిర్రావూరు గ్రామంలోని లంక ప్రాంతంలోని పశువుల మేతకు ఇబ్బందిగా మారింది. మంత్రి నారా లోకేష్‌కి తెలియజేయగా వెంటనే స్పందించిన మంత్రి టీఎంఆర్ పశువుల మేత 75 టన్నులు ప్రతి గేదకు 50 కేజీల చొప్పున మేతను రైతులకు ఉచితంగా పంపిణీ చేసినట్లు టీడీపీ చిర్రా పూరు గ్రామ పార్టీ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం చిర్రావూరులోని లైబ్రరీ సెంటర్‌లో 75 టన్నుల పశువుల మేతను మంగళగిరి సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాసరావు, తాడేపల్లి పశు వైద్యాధికారి నరేంద్ర రెడ్డి, గ్రామ టీడీపీ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు, జనసేన నాయకులు లాల్‌చంద్, పోకల శివయ్య, రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు.

దోమల నివారణకు ఆయిల్‌బాల్స్ విడుదల



విశాలాంధ్ర, తెనాలి : పట్టణంలో దోమల నివారణకై ఆయిల్ బాల్స్ శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక విడుదల చేశారు. ఈ సందర్భంగా 10వ వార్డు, అన్నగోలువారి వీధి, బొంతరామయ్య కాలనీలో దోమల నియంత్రణలో భాగంగా డ్రైనేజ్‌లలో ఆయిల్‌బాల్స్ కల్వర్టు ఫాగింగ్‌ను నిర్వహించారు. ఈ ప్రాంతాలలో నీటి నిల్వలలో దోమల లార్వాలు పెరగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బి.శేషన్న మాట్లాడుతూ ఖాళీ స్థలాల్లో నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ విడుదల చేయడం ద్వారా నీటిపై ఆయిల్‌ఫిల్మ్ ఏర్పడి దోమలలార్వాలు చనిపోతాయని, క్రొత్తగా దోమలు గుడ్లు పెట్ట కుండా ఉంటాయని తద్వారా దోమల సంతతి తగ్గి దోమల ద్వారా వ్యాపించే వివిధ రకాల వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్‌గునియా, బోద కాలు, మెదడువాపు వంటి తదితర వ్యాధులు వ్యాపించ కుండా ఉంటాయని తెలిపారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ కారుమూరు హెలెన్ నిర్మల మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్ళల్లో, పరిసరాలలో ఎక్కడా నీటి నిలువలు లేకుండా పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చన్నారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగవలెనని సూచించారు. కార్యక్రమంలో శానిటరి సిబ్బంది రామచంద్రరావు, బాజీ, లక్ష్మీ, శ్రీకంఠ ఉమాకాంత్, దీపాల శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బెజవాడలో జగన్ బురద రాజకీయం దారుణం: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: మాజీ ముఖ్య మంత్రి జగన్‌రెడ్డి లండన్ పారిపోయే దారిలేక వరదల్లో విలవిల్లాడుతున్న బెజవాడ నగరంలో బురద రాజకీయం చేయడం దారుణమని టీడీపీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. నాయకుడంటే ఆపదలో ముందుండి ప్రజలకు అండగా నిలవాలన్నారు. కోర్టు కేసుల కారణంగా పాస్‌పోర్ట్ సీజ్ అయి ఆ పర్యటనకు వీలు కాకపోవడంతో ఆ విషయం బయటకు రాకుండా విజయవాడకొచ్చి ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ పొద్దుపుచ్చుతున్న జగన్‌ను ఏం అనాలో కూడా అర్థం కావడం లేదన్నారు. విజయవాడ వరదలు మానవ తప్పిదం అని, ప్రభుత్వం సహాయ చర్యలు సరిగా లేవంటూ జగన్, వైకాపా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారంటూ శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగానే ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న అతిపెద్ద విపత్తు జగన్ రెడ్డే అని దుయ్యబట్టారు. అయిదేళ్ల ముఖ్యమంత్రిగా ఉండి 2014-19 మధ్య చంద్రబాబు తలపెట్టిన, దాదాపు పూర్తి చేసిన ప్రాజెక్టుల్ని నాశనం చేయడం తప్ప జగన్ రెడ్డి చేసిందేంటని ప్రశ్నించారు. 70% పూర్తయిన పోలవరాన్ని, వెలిగొండను అయిదేళ్ల పక్కన పెట్టడం, పట్టిసీమను పట్టించుకోకపోవడం, సాగునీటి ప్రాజెక్టులకు తట్ట మట్టి వేయకపోవడం వంటివన్నీ జగన్ చేసిన మానవ తప్పిదాలే అన్నారు. అవేకాక వైకాపా నేతల ఆక్రమణలు, కాలువ గట్లపై యథేచ్ఛగా మట్టి తవ్వకాలు, నిషేధిత ప్రాంతాల్లో ఇసుక తవ్వకాల వల్ల ప్రజలు పెద్ద ఎత్తున నష్టపోతున్నారన్నారు. ఇదే సమయంలో ప్రకాశం బ్యారేజ్ 69 గేట్ ధ్వంసం చేసిన 5 పడవల్లో 4 పడవలపై వైసీపీ రంగులు ఉండడం దేనికి సంకేతమో సమాధానం చెప్పాలన్నారు. భవానీపురం, అజిత్ సింగ్ నగర్, అయోధ్య నగర్, పాయకాపురం తదితర ప్రాంతాల్లో ప్రవహించే ఈ కాలువ చుట్టుపక్కల వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, జగన్ కబ్జాలు చెర విడిపిస్తామన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర-వినుకొండ: విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం విశ్రాంత ఉపాధ్యాయులు సి.ఎస్. సత్యానంద రెడ్డి, వైవి సుబ్బయ్య శర్మ, టి.సూరి, బాలాజీ సింగ్ లను సంఘ భవనంలో ఘనంగా సన్మానించారు. భువనగిరి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర గురించి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిశేషయ్య, జి.నాగేంద్రుడు, పి.రాములు, ఏ రామలింగేశ్వర రావు, కృష్ణమూర్తి, రాఘవయ్య, సిహెచ్ రఘు, బిబిఎస్. సుందర్రావు, దుబ్బులదాసు, శేఖర్, వెంకటేశ్వరరావు, రమేష్, హసన్, వైవి సుబ్బారావు, ఆది రాములు, శంకర్రావు, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణాలు వెంటనే చేపట్టాలి

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : మాచర్ల మండలం విజయపురిసౌత్‌లోని ఎన్టీఆర్ కాలనీలో ఇంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక మాజీ మత్స్యకారులు సంఘం అధ్యక్షుడు ఎరిపల్లి వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 1998లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల కోసం చేపట్టిన ఇంటి నిర్మాణాలను తరువాత వచ్చిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయన్నారు. 2014లో మళ్ళీ అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం సుమారు 130 ఇళ్లను నిర్మించిందన్నారు. 2019లో వైసీపీ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలను మరుగునపడేయడంతో ఎన్టీఆర్ గృహాల స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని చెప్పారు. ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రభుత్వం లబ్ధిదారులకు తగిన చేయూతనివ్వాలన్నారు.

బాధితులకు దుప్పట్లు,ఆహారం పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ: నియోజకవర్గ టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం చంద్రబాబు ఇచ్చిన పిలుపుమేరకు ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు సూచనల మేరకు విజయవాడలో వరద బాధితులకు దుప్పట్లు, ఆహారం, వాటర్ బాటిళ్ల వాహనాన్ని మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు జండా ఊపి ప్రారంభించారు.

మండపాలకు అనుమతులు తప్పనిసరి

విశాలాంధ్ర-మాచర్ల: వినాయక చవితి మండపాల ఏర్పాటుకు పోలీస్ అనుమతులు తప్పనిసరి అని మాచర్ల టౌన్, రూరల్ సిఐలు ప్రభాకర్ రావు, శేఖర్ నఫీజ్ భాష అన్నారు. స్థానిక రూరల్ పిఎస్‌లో శుక్రవారం వారు మాట్లాడుతూ మండపాలకు పార్టీ జెండాలు, రెచ్చగొట్టే ప్రసంగాలు, భారీ డిజె సౌండ్స్ కు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. ప్రతి మండపానికి ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. అనుమతి పత్రాలలో కమిటీ సభ్యుల పేర్లు వివరంగా ఉంచాలన్నారు. ప్రతి మండపంలో రాత్రి సమయాలలో కూడా ఇద్దరు వ్యక్తులను ఉంచాల్సి ఉందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు సమీప పోలీస్ స్టేషన్ లో తెలియజేయాల్సి ఉందన్నారు. అనుమతి పొందిన ప్రతి మండపాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని, పోలీసులు నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే వినాయక నిమజ్జనాన్ని నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదన్నారు. సమావేశంలో రూరల్ ఎస్.ఐ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి బాలకృష్ణారావు ఎంపిక

విశాలాంధ్ర-నూజెండ్ల : గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ జిల్లా ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికైన నూజెండ్ల మండలానికి చెందిన కన్నెబోయిన బాలకృష్ణారావును పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, డీఈఓ వెంకటేశ్వర్లు, నర్సరావుపేట ఎమ్మెల్యే అరవింద్ బాబు, ఘనంగా సన్మానించి జిల్లా ఉత్తమ పురస్కారాన్ని అందజేశారు. జిల్లాలోని వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు హాజరై అవార్డు గ్రహీత బాలకృష్ణారావును అభినందించి సత్కరించారు.

గీతమ్స్‌లో చవితి వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక నరసరావుపేట రోడ్డులో ఉన్న గీతమ్స్ హైస్కూల్‌లో శుక్రవారం ముందస్తు వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వినాయక చవితి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. భారతీయుల అతి ముఖ్య పండుగలలో ఇది ఒకటన్నారు. పార్వతి, పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వడ్డె ఓబన్న విగ్రహావిష్కరణ కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-మాచర్ల : స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ పట్టణంలో త్వరలో జరగనుందని, కార్యక్రమ నిర్వహణకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్టు శుక్రవారం టీడీపీ టౌన్ అధ్యక్షులు కొమెర దుర్గారావు తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులను ఆ సంఘం నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘం పెద్దలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర-దుర్గి : ఇటీవల కురిసిన అకాల వర్షాల వలన సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఆదేశాలు మేరకు దుర్గి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో దుర్గిలోని జెండా చెట్టు వద్ద శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మలేరియా, టైఫాయిడ్, దగ్గు, జలుబు, వాంతులు మొదలగు రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి, కాచి చల్లారిన నీటిని తాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నూరె రామకృష్ణ, నక్కనబోయిన వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి క్రిష్ణ, ఆరోగ్య సహాయకురాలు మైలవరపు విజయలక్ష్మీ, ఆశా వర్కర్స్ నాగలక్ష్మి, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ: విజయవాడ వరద బాధితులకు పల్నాడు జిల్లా వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు.. శివశక్తి లీలాంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినుకొండ నియోజకవర్గంలో సేకరించిన దుస్తులు తదితర సామాగ్రి మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ద్వారా శివశక్తి సిబ్బంది విజయవాడకు తీసుకెళ్లి వినుకొండ మునిసిపల్ కమిషనర్ ఎం.సుభాష్ చంద్రబోస్‌కు ఇచ్చారు. అనంతరం వరద బాధితులకు పంపిణీ చేశారు.

నాగరాజుకు సహాయం

విశాలాంధ్ర-వినుకొండ: నియోజకవర్గంలోని చాట్రగడ్డపాడు గ్రామం వడ్డెర కాలనీలో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన తమ్మిశెట్టి నాగరాజు ఇల్లు దెబ్బతిని ఇంట్లో వస్తువులు అగ్ని ప్రమాదానికి దగ్ధమైనవి. విషయం తెలుసుకున్న శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు వారిని ఫోన్లో పరామర్శించి శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ద్వారా బట్టలు, వంట సామాగ్రి, బియ్యం, ఆర్థిక సహాయాన్ని మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు చేతులు మీదుగా బాధితులకు అందజేశారు. మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

విప్పర్లలో పొలం బడి

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలోని విప్పర్ల గ్రామంలో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం బడి జరిగింది. ఆ గ్రామంలో గత కొద్ది రోజులు వరినాట్లు ముమ్మరంగా సాగుతున్న దృష్ట్యా ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ శిక్షణా కేంద్రం వ్యవసాయ ఉపసంచాలకులు శివకుమారి, నరసరావుపేట వ్యవసాయ సహాయ సంచాలకులు మస్తానమ్మ మాట్లాడుతూ సూడోమోనాస్ బాక్టీరియా పొడితో విత్తన శుద్ధి చేసుకోవాలని అన్నారు. విత్తన శుద్ధి వలన కలిగే ప్రయోజనాలు వివరించారు. అదే విధంగా తక్కువ ఖర్చులతో పంట పండించటానికి అవసరమైన చర్యలు గురించి రైతులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి శివ లలిత, విఏఏలు రాజశేఖరరెడ్డి, వేమారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

విశాలాంధ్ర-దాచేపల్లి: పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం తంగెడ, గామాలపాడుతో పాటు దాచే పల్లి, నడికుడిలోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. వారందరికీ పరీక్షించి మందులు అందజేశారు. వైద్యులు మధు, పర్యవేక్షకులు లక్ష్మయ్య, ఏఎన్‌ఎం పావని, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్సవ కమిటీ సభ్యులకు అవగాహన

విశాలాంధ్ర-పిడుగు రాళ్ల: వినాయకచవితి పండుగ సందర్భంగా వినాయక పందిళ్ళు వేసే కమిటీ సభ్యులకు శుక్రవారం పిడుగురాళ్ళ పోలీస్ స్టేషన్ నందు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ వెంకట్రావు మాట్లాడుతూ మండపాల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి, ఊరేగింపు సమయంలో పాటించవలసిన నియమ నిబంధనలు గురించి అవగాహన కల్పించారు. సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు పూర్తి బాధ్యత మేనేజ్మెంట్ తీసుకోవాలని, ఎటువంటి రాజకీయ గ్రూపు ముఠా తగాదాలు జరిగినట్లయితే పూర్తి బాధ్యత కమిటీ వారు తీసుకోవలసిన వందనాలు ఉంటుందన్నారు. పండుగను జరుపుకోవాలని, పట్టణ, గ్రామ ప్రజలకు చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సై మోహన్‌తో పాటు వినాయక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సచివాలయాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని అడిగొప్పల, ధర్మవరం గ్రామ సచివాలయాలను శుక్రవారం జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి, మండల ప్రత్యేకాధికారి కె.సంజీవరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజల అర్జీలు వెంటనే పరిశీలించి సకాలంలో సర్టిఫికెట్లు అందజేయాలని సూచించారు. అడిగొప్పల గ్రామంలో దుర్గి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని సందర్శించి పరిశీలించారు. నీరు లేక ఇబ్బందులు పడుతున్నామని, బోర్ బావి కల్పించాలని సచివాలయ సిబ్బంది ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యను కలెక్టర్ అరుణ్ బాబు నోటీసులో పెడతానని చెప్పారు. ఆయన వెంట ఇన్చార్జ్ ఎంపీడీఓ జి.లక్ష్మీ నారాయణ గుప్తా ఉన్నారు.

మట్టి ప్రతిమలు పంపిణీ

విశాలాంధ్ర-చిలకలూరిపేట : పర్యావరణానికి హాని కలగకుండా పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే పూజించాలని ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షురాలు గట్టు సరోజిని అన్నారు. వినాయక చవితి సందర్భంగా గురువారం పట్టణంలోని రజక కాలనీ ఎంపీఎల్ పాఠశాలలో 150 మందికి ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుని ప్రతిమలను పంపిణీ చేశారు. మట్టి వినాయకుని పూజించడం అంటే మన ప్రకృతిని పూజించడంతో సమానమని. మనకు జీవాన్ని, జీవితాన్ని, మనుగడను ఇస్తున్న ప్రకృతిని పూజించే అవకాశం మనకు వినాయక చవితి ద్వారా లభిస్తుందన్నారు. అలాంటి మంచి అవకాశాన్ని వినియోగించుకొని మట్టి వినాయకుడిని పూజించాలన్నారు. కార్యక్రమానికి క్లబ్ కార్యదర్శి ఎన్. జయలక్ష్మీ, మాజీ ప్రెసిడెంట్ ఇందిరా, నాగరాజ కుమారి, అనంతలక్ష్మి, పి. రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పశ్చిమ నియోజక వర్గంలో నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో మెగా జాబ్ మేళా బ్రోచర్‌ను హెచ్‌ఆర్ అండ్ కో ప్రతినిధులు, ఎన్డీయే కూటమి నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షలకు అనుగుణంగా చదువుకున్న ప్రతి యువతకు ఉద్యోగం కల్పించటం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. నిరుద్యోగులు తమ పేర్లను ఆన్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలనీ సూచించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కోవెలమూడి రవీంద్ర, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, వనమా నరేంద్ర, చెరుకూరి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం చీరలు, దుప్పట్లు

ఎమ్మెల్యే మాధవి పిలుపు మేరకు న్యాయవాది శివలీల విజయవాడ వరద బాధితుల కోసం చీరలు, దుప్పట్లను అలాగే టీడీపీ నాయకులు చిట్టిప్రోలు లోకేశ్వరావు రూ.10వేల చెక్కును ఎమ్మెల్యే మాధవికి అందజేశారు.

ప్రైవేట్ ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని, చిలకలూరిపేట ప్రైవేట్ స్కూల్స్ కార్యదర్శి జి.శ్రీకాంత్ అన్నారు. రాత్రి పద్మావతి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఉపాధ్యాయులు, అధ్యాపకుల ఫోరం ఆధ్వర్యంలో 30 మంది ప్రైవేటు ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఉపాధ్యాయులు, అధ్యాపకుల ఫోరం వ్యవస్థాపకులు షేక్.జాఫర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో చిలకలూరిపేట ప్రైవేట్ స్కూల్స్ కార్యదర్శి జి. శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ నాగ ప్రసాద్, మాస్టర్ మైండ్ స్కూల్ కరస్పాండెంట్ తమీం అహ్మద్, లాలు దాదాసాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కరీముల్లా సిద్దాంతి, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఉపాధ్యాయులు, అధ్యాపకుల ఫోరం అధ్యక్ష కార్యదర్శి కాకు మానూ, అంజనరావు, షేక్. అబుబాకర్, ఐ.వి సుబ్బా రావు, అంకినీడు ప్రసాద్ ఆర్బిన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు దరఖాస్తులు

విశాలాంధ్ర-దుర్గి : మండలంలో 52 వినాయక విగ్రహాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు వచ్చాయని కారంపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ టీవీ శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. మైక్, విద్యుత్, రెవెన్యూ, ఫైర్ పర్మిషన్ తప్పకుండా తీసుకోవాలన్నారు. పల్నాడు ప్రాంతంలో సమస్యాత్మక గ్రామమైన జంగమహేశ్వరపాడుకు స్థానిక ఎస్సై ఎల్.సుధీర్ కుమార్ వినాయక విగ్రహాన్ని ఉచితంగా బహూకరించారు. గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి పండుగను జరుపుకోవాలని సూచించారు. వినాయక నిమజ్జనం ఎప్పుడు చేసేది తెలపాలన్నారు. పోలీసు వారి సహకారంతో నిమజ్జనం జరుపుకోవాలన్నారు. అవాంచనీయ సంఘటనకు పాల్పడితే విగ్రహ నిర్వాహకులపై చర్యలు ఉంటాయని సిఐ తెలిపారు.

మట్టి గణపతి ప్రతిమల పంపిణీ

విశాలాంధ్ర-రెంటచింతల : రెంటచింతల ఫ్రెండ్స్ ఇన్ నీడ్ ఫౌండేషన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం వెయ్యి మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేసినట్లు అధ్యక్షుడు పేరం చెన్నారెడ్డి తెలిపారు. ప్లాస్టిక్ తదితర పదార్థాలతో తయారు చేసిన ప్రతిమలు పర్యావరణానికి హాని కల్గిస్తున్నందున వాటి స్థానంలో మట్టి ప్రతిమలను ప్రతి ఒక్కరూ వినియోగించాలనే లక్ష్యంతో ఏడేళ్లుగా భక్తులకు అందజేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో గొంటు సుమంత్ రెడ్డి, చపారావు అబ్బిరెడ్డి, బోడపాటి రామకృష్ణ, మూలి రాజారెడ్డి, నవులూరి వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి విధానంలో దొండ సాగు లాభదాయకం: డీపీఎం

విశాలాంధ్ర-నరసరావుపేట : యడ్లపాడు మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు కె. వెంకటేశ్వరరావు వినూత్నమైన ప్రకృతి వ్యవసాయ మోడల్‌ను జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె.అమల కుమారి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెంకటేశ్వరరావు తమ పొలంలో ఎలాంటి రసాయన ఎరువులు ఉపయోగించకుండా అనేక రకాల కూరగాయలు, ఆకు కూరలు, తీగజాతి, దుంపజాతి ఆరోగ్యవంతమైన కూరగాయలను పండిస్తున్నారు. ఆయన 365 రోజులు భూమిని కప్పి ఉంచే పద్ధతిని అనుసరిస్తూ నిరంతర ఆదాయం పొందు తున్నారు. ఘన, ద్రవ జీవామృతాలను ఉపయో గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ నెలకు సగటున రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు ఆదా యం పొందుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతీ ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పర్యావరణాన్ని పరిరక్షించుకోవటం ప్రతిఒక్కరి బాధ్యత అని, మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ అన్నారు. స్థానిక అమరావతి మెయిన్ రోడ్‌లో ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ధర్మచరణ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలకు ప్రతిమలను అందచేశారు. ఆయన మాట్లాడుతూ మట్టి గణపతులను పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదామన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, మెర్క్యూరీ సీసం, బ్రోమిన్ వంటి విష రసాయనాల చేత తయారు చేసిన విగ్రహాలు నీటిని కలుషితం చేయడంతో పాటు ఎన్నో రోగాలకు కారణం అవుతాయని తెలియ జేశారు. వినాయక చవితి ప్రకృతితో ముడిపడి ఉందన్నారు. రసాయనిక రంగులు అద్దిన విగ్రహాలు నిమజ్జనం చేయడం వల్ల చెరువులు విషతుల్యం అవుతున్న అంశాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. మట్టి విగ్రహాలు నిమజ్జనం అనంతరం కొన్ని గంటల్లోనే కరిగి పోయి చెరువు అడుగు భాగానికి చేరుకుంటాయని, వాటికి సహజమైన రంగులు అద్దడం వల్ల ఎలాంటి హానీ జరగదన్నారు. ప్రతిఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని కోరారు. ఓలేటి అరవింద్, మైలవరపు చంద్ర, గుళ్ళపల్లి కుమార్, కోటగిరి అనిల్, గాజుల సాయిరాం, ఆది, శంకర్, అయ్యప్ప, సుబ్బు, కిరణ్ పాల్గొన్నారు.

స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేయాలని ఐక్య వేదిక జిల్లా చైర్మన్ సయ్యద్ చాంద్‌బాషా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)హాస్పిటల్ నందు జీఓ నెంబర్ 115కు వ్యతిరేకంగా కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు చేస్తున్న ధర్నా కార్యక్రమంలో చాంద్‌బాషా మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలలో పని చేస్తున్న కాంట్రాక్టు స్టాఫ్‌నర్సులకు ప్రతి నెల 1న జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేయడం ఆలస్యమైతే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ధర్నాలో గుంటూరు జిల్లా కార్యదర్శి శివారెడ్డి, నగరశాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కరిముల్లా షాఖాదిరి, జిల్లా మహిళా అధ్యక్షురాలు హేమలత, సంయుక్త కార్యదర్శి షబానా సుల్తానా, అరుణ కుమారి, విజయ బాబు, రత్తయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వరద బాధితులకు మినరల్ వాటర్ టిన్నులు పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో తెలుగు యువత గుంటూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్, లింగంశెట్టి అసోసియేట్స్ అధినేత లింగంశెట్టి కిషోర్ కుమార్, దాతల సహకారంతో భారీ వర్షాలకు విజయవాడలో వరద ముంపుకు గురైన వరద బాధితులకు 500 వాటర్ టిన్నులు, 500 వాటర్ బ్యాగ్‌లు 5 వేల బిస్కెట్ ప్యాకెట్లు శుక్రవారం ఉండవల్లి సెంటర్ నుంచి మూడు ట్రాక్టర్లలో తీసుకువెళ్లి బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జంగాల వెంకటేష్, లింగంశెట్టి కిషోర్ కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో వరద ప్రభావిత ప్రాంతాలలో మంచినీళ్లు, బిస్కెట్లు అందిస్తున్నట్లు తెలిపారు. దొప్పలపూడి జ్యోతిబసు, గాదె శ్రీనివాసరావు, పెండ్యాల వెంకట్రావు, పసుపులేటి శ్రీనివాసరావు, కోటి, భార్గవ్, నరేష్, సిగిరిశెట్టి లీలాకృష్ణ పాల్గొన్నారు.

సేవలో దేవతా మూర్తి మదర్‌థెరీస్సా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రపంచంలో శాంతికి, సేవకు ప్రతీకగా నిలిచిన మదర్‌థెరీస్సా విశ్వ మానవ సేవలో తరించిన గొప్ప దేవతగా పీడిత తాడిత ప్రజల అభిమానం పొందారని సీనియర్ ఇంజనీర్ ఎన్.సదాశివం అన్నారు. అవగాహన సంస్థ కార్యాలయంలో విశ్వమాత, భారతరత్న అవార్డు గ్రహీత మదర్‌థెరీస్సా వర్ధంతి కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా తొలుత ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సదాశివం మాట్లాడుతూ మదర్‌థెరీస్సా వర్ధంతి పురస్కరించుకుని ఆ రోజును అంతర్జాతీయ మాతృత్వ దినోత్సవంగా ప్రకటించాలన్నారు. పేదరికం, పేదల కష్టాలను అధిగమించటానికి ఆమె చేసిన సేవలను ప్రపంచం ఎప్పటికీ మర్చిపోదని తెలిపారు. సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లా డుతూ ఎవరి ఆదరణను నోచకోని రోగులు, అనాథలను అక్కున చేర్చుకుని సేవలందించిన మదర్‌థెరీస్సా 'ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న' అన్న మాటలు ఆమెలోని దైవత్వాన్ని సాక్షాత్కరింప చేశాయని పేర్కొన్నారు. ఆమె వర్ధంతిని 'ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఛారిటీ'గా ప్రకటించటం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనార్ధనరావు, అనిల్, మల్లీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 17న విజ్ఞాన్‌లో అంతర్జాతీయ సదస్సు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీలో డిసెంబర్ 17 నుంచి రెండు రోజుల పాటు అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంతర్జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫుడ్ టెక్నాలజీ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ అండ్ హార్టికల్చరల్ సైన్సెస్, అపారి(ఆసియా-పసిఫిక్ అసోసియేషన్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్స్), యూరోపియన్ ప్లాంట్ హెల్త్ రీసెర్చ్ అండ్ కోఆర్డినేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో 'ప్లాంట్ హెల్త్ ఇన్ ఆసియా : రీసెర్చ్ ప్రయారిటీస్ అండ్ పార్ట్‌నర్‌షిప్స్' అనే అంశంపై సదస్సును నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యఅతిథులుగా అపారి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ రవి ఖేతర్‌పాల్, ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జాక్వెలైన్ డీఆరోస్ హుగెస్, ఐసీఏఆర్‌ఏఎఫ్ వరల్డ్ ఆగ్రోఫారెస్ట్రీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రవి ప్రభు, ఆంగ్రూ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మి దేవి, డాక్టర్ వైఎస్ఆర్‌హెచ్‌యూ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ కె.గోపాల్, పీపీఏఐ ప్రెసిడెంట్ డాక్టర్ బి.శరత్‌బాబులు విచ్చేస్తున్నారని తెలియజేసారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి సాయం

విశాలాంధ్ర-విజయపురి సౌత్ : మాచర్ల మండలం చెంచుకాలనీలో రంగం మునలయ్య(52) అనారోగ్యంతో మృతి చెందడంతో స్థానిక టీడీపీ నాయకులు నూన్నావత్ గోపీ నాయక్ శుక్రవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ.5వేలు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం గోపీ నాయక్ మాట్లాడుతూ రంగం మునలయ్య అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరం అన్నారు. మృతుడి కుటుంబానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అండగా ఉంటారని చెప్పారు. టీడీపీ నాయకులు రంగా నాయక్, దుర్గారావు, దేవుడమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో కోతుల స్వైరవిహారం

విశాలాంధ్ర-రొంపిచర్ల: చాకలి కుంట తండా గ్రామంలో గత కొద్ది రోజులుగా కోతులు స్వైరవిహారం చేస్తున్నాయి. కోతులు గుంపులు గుంపులుగా వచ్చి ఇళ్లల్లోకి చొరబడి వస్తువులను, సామానులను పాడు చేస్తున్నాయని గ్రామస్థులు అంటున్నారు. వాటిని తోలపోతుంటే ఎగబడి దాడులు చేస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కోతులు చెట్లు కొమ్మల మీద, ఇంటిగోడలపై గుంపులుగా వచ్చి ఉంటున్నాయని అంటున్నారు. దీని వలన ఇళ్లల్లో పనులు చేసుకోలేక పోతున్నామని అంటున్నారు. రెండు రోజుల క్రితం ఇంటి ముందు ఉన్న మహిళపై కోతులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయని అన్నారు. వెంటనే ఆ మహిళను చికిత్స నిమిత్తం నరసరావుపేటలో గల ఒక ప్రైవేటు హాస్పిటల్ కు తరలించారు. దీంతో గ్రామస్థులు తీవ్ర భయాందోళనలు చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో కోతుల బెడద లేకుండా చేయాలని కోరుచున్నారు.

వినాయక మట్టి ప్రతిమలు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వద్ద పర్యావరణ శాస్త్ర విభాగం, సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ అండ్ ఎకలాజికల్ డెవలప్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచితంగా వినాయక మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ ప్రతిమలను ముందుగా ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంకు అందజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక మట్టి ప్రతిమలను అందజేస్తున్నట్లు విభాగం నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వీరయ్య, అధ్యాపకులు బ్రహ్మాజీరావు, ఏవీఎస్ స్వామి, డాక్టర్ కె.శశిధర్, డాక్టర్ ఎం.వెంకట రమణలు అధ్యాపకులకు, ఉద్యోగులకు, విద్యార్థులకు ఈ ప్రతిమలను అందజేశారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, తెనాలి వారి తరుపున బ్రాంచ్ మేనేజర్ గారి సంజాయిషీ ప్రకారం యావన్మందికీ తెలియచేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని విజయవాడ సిటీ, మల్లిఖార్జున పేట కాపురస్తులు 1) గండికోట హనుమంతరావు, 2)గండికోట శిరీష,తెనాలి రి.డి, జగ్గడిగుంటపాలెం కాపురస్తులు 3)తాడిశెట్టి నాగమయ్య , 4) తాడిశెట్టి ధనలక్ష్మి గారలు ఋణం కొరకు నాక్లయింటును సంప్రదించినారు. షెడ్యూలు ఆస్తి తాడిశెట్టి నాగమయ్య వగైరాలు ది.11-09-2018న చేసుకొన్న పార్టీషను దస్తావేజు నెం. 3232 /2018, యస్.ఆర్.ఓ.తెనాలి ద్వారా సదరు నాగమయ్య గారికి "ఎ-షెడ్యూలు" ఆస్తి సంక్రమించినది. అట్టి ఆస్థిపై నా క్లయింటు వారి వద్ద నుంచి ఋణ సౌకర్యంను అభ్యర్థించగా, నా క్లయింటు ఋణము మంజూరుచేసివున్నారు. కావున షెడ్యూలు ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, కోర్టు జప్తులు, తనఖాలు, ఇతర క్లయిములు వగైరాలు వున్నయెడల నాకుగాని, నా క్లయింటుకు గాని ఈ ప్రకటన వెలువడిన తేది నుండి వారం రోజులు లోగా లిఖితపూర్వకంగా వ్రాతపూర్వకమైన ఆధారాలతో క్రింద చిరునామాలో సంప్రదించవలెను. గడువు తదుపరి వచ్చిన అభ్యంతరములు వగైరాలు నాక్లయింటు హక్కులను మరియు షెడ్యూలుఆస్తిని బైండుచేయుజాలవు.

షెడ్యూలు:గుంటూరు డి. తెనాలి రి.డి.,యిలాకా, జగ్గడిగుంట పాలెం గ్రామపంచాయితీ ఏరియాలోచేరిన, చినరావూరు గ్రామ డి.నెం.97-1, డి.నెం.97-2, డి.నెం.97-3, డి.నెం.97-5. డి.నెం.97-6ర్లులో చేరిన డోర్ నెం.1-82/ఎ రులో(పార్టు) పడమర దరిన గల యు.0-03శెంట్లు, లేక చ.గ.151.58లు స్థలం వగైరాలకు **హద్దులు.తూర్పు:**బి-షెడ్యూలు వారికి రాబడిన ఆస్తి హద్దు, అ.69-09లు.**దక్షిణం:**కొడాలి గోపాలరావు గారి స్థలము హద్దు,అ.19లు,**పడమర:**దొడ్డక పున్నయ్యగారి స్థలము కొంతవరకు, ముద్రబోయిన శ్రీనివాసరావు గారి స్థలము కొంత వరకు హద్దు వెరశి యీ హద్దు అ.72లు., **ఉత్తరం:**అ.12లు వెడల్పు గల పంచాయితీ బజారు హద్దు అ.19-06లు.

కె. హరికృష్ణ, అడ్వకేట్,
డోర్ నెం: 22-7-15, సెల్: 9440751659

చంద్రవంక చప్టాను కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర–మాచర్ల: వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా పట్టణంలోని జమ్ములమడక రోడ్డులో ఉన్న చంద్రవంక వాగు చప్టాను శుక్రవారం జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా వాగు ఎక్కడ ప్రారంభమై ఎక్కడ ఎండ్ అవుతుందనే విషయం అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో ఎప్పుడైనా వాగు ఉధృతి పెరిగితే సమీప గృహాలను తాకే పరిస్థితి ఉందని, వెంటనే వాగులోని గుర్రపు డెక్కలను, చెత్తను తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. వాగుకిరువైపులా ఆక్రమణ తొలగించాలని, వర్షాల నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. విధి నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. అనంతరం రామాలయ వీధిలోని సచివాలయాలను సందర్శించి సచివాలయ సిబ్బంది డ్రెస్ కోడ్‌ని విధిగా పాటించాలని ఆదేశించారు. సచివాలయ సేవలందించడంలో అలసత్వం వహిస్తే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. అనంతరం పర్యాటక కేంద్రమైన ఎత్తిపోతల జలపాతాన్ని 70 అడుగులు ఎత్తు నుంచి తిలకించారు. రెవిన్యూ డివిజనల్ అధికారి రమాకాంత్ రెడ్డి, మండల రెవెన్యూ అధికారి జియా ఉల్ హాక్, ఆర్.ఐ శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నష్టాలు ఎన్యుమరేషన్ చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర–గుంటూరు సిటీ: జిల్లాలో వరద ముంపు ప్రాంతాల్లో ఇళ్లు, పంటలకు, పశువులకు జరిగిన నష్టాలను అధికారులు పూర్తి స్థాయిలో ఎన్యుమరేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ ఆదేశించారు. శుక్రవారం కొల్లిపర మండలంలో వరద ముంపుకు గురైన బొమ్మువానిపాలెం, అన్నవరపు లంక గ్రామాల్లో తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహతో కలసి పర్యటించారు. వరద నీటి వలన నష్టపోయిన ఇళ్ళను, పంటలను, తడిసి పాడైపోయిన మొక్కజొన్న విత్తనాలను కలెక్టర్ పరిశీలించి బాధితులతో మాట్లాడారు. ఈ క్రాప్ లో నమోదైన పంటలు, నమోదు కాని పంటలు, పట్టాలు లేని భూములలో సాగు చేస్తున్న పంటలు, కౌలు రైతులు సాగు చేస్తున్న పంటలకు జరిగిన నష్టాలను వేర్వేరుగా నమోదు చేయాలని వ్యవసాయ శాఖ, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పక్కా ఇళ్ళు, పూరి గుడిసెలకు జరిగిన నష్టాలను పూర్తి స్థాయిలో నమోదు చేయాలని, వరద నీటిలో కొట్టుకుపోయిన సామన్లు, రిపేర్లకు గురైన వస్తువుల వివరాలను ఎన్యుమరేషన్ లో ప్రత్యేకంగా నమోదు చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ మోహనరావు, ప్రత్యేక అధికారులు డీసీఓ వీరాచారి, జిల్లా మత్స్యశాఖ అధికారి గాలి దేముడు, కొల్లిపర మండల తహశీల్దారు సిద్ధార్థ, ఎంపీడీవో విజయలక్ష్మీ, వ్యవసాయ, వైద్యారోగ్య, పశు సంవర్ధకశాఖ అధికారులు పాల్గొన్నారు.

బాధితులకు జోసిల్ కంపెనీ చేయూత

విశాలాంధ్ర–మేడికొండూరు: ఇటీవల కురిసిన భారీ వర్షాలతో విజయవాడ నగరంతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో వచ్చిన వరద బాధితులను ప్రభుత్వం పునరావాస కేంద్రాల్లో చేర్పించింది. బాధితుల కష్టాలను చూసి చెలించిన డోకిపర్రు సమీపంలోని జోసిల్ కంపెనీ యాజమాన్యం శుక్రవారం రెండు లక్షల రూపాయల విలువ గల బిస్కెట్లను తుళ్లూరు, కొల్లిపరలోని పునరావాస కేంద్ర వరద బాధితులకు పంపించారు. గుంటూరు జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారుల సూచనలతో జోసిల్ కంపెనీ అధికారులు ఫైనాన్స్ డీజీఎం అండ్ సెక్రటరీ కే రఘురాం, సీనియర్ మేనేజర్ బి శేషగిరిరావు, ఎన్ కృష్ణ ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బాధితులకు అండగా ప్రభుత్వం

విశాలాంధ్ర–నరసరావుపేట: వర్షాభావ స్థితిగతుల నుంచి సాధారణ పరిస్థితులకు చేరే వరకూ ప్రభుత్వం వరద బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, డా.చదలవాడ అరవింద బాబు వెల్లడించారు. ఆకలి దప్పులకు ఆస్కారం లేకుండా ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటామని స్పష్టం చేశారు. శుక్రవారం సితారా సర్కిల్, కబేలా సెంటర్, చనమోలు వెంకట్ రావు ఫ్లై ఓవర్ ప్రాంతంలో ముంపు ప్రాంతంలోని ప్రజలకు ఆహార పొట్లాలు, నీరు పంపిణీ చేశారు. మహిళలు, ప్రత్యేక ఇబ్బందికర పరిస్థితులున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు ముందు చూపు, అనుభవంతో ప్రాణ నష్టం లేకుండా బయటపడగలిగామన్నారు. వారితో పాటు ఎలక్ట్రిసిటీ జే.ఎం.డి కీర్తన, అన్నమయ్య జిల్లా ఎస్పీ వినయ్ కుమార్, ఎమ్మెల్సీ జంగా కృష్ణ మూర్తి, టీడీపీ నాయకులు కాపీలవాయి విజయ్ కుమార్, కరిముల్లా పాల్గొన్నారు.

కమ్యూనిస్టు అభిమాని పచ్చల శ్రీనివాసరావు హఠాన్మరణం

విశాలాంధ్ర–గుంటూరు కలెక్టరేట్: కమ్యూనిస్టు అభిమాని పచ్చల శ్రీనివాసరావు(55) గురువారం రాత్రి తీవ్ర గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఈయన గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గ పొన్నెకల్లు గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు, కమ్యూనిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించి బళ్లారి జైలు జీవితం గడిపిన అమరజీవి కమ్యూనిస్టు కోటయ్య చిన్న కుమారుడు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు బావమరిది, తాడికొండ నియోజకవర్గ పూర్వ సీపీఐ కార్యదర్శి పచ్చల సాంబశివరావు తమ్ముడు, రైతు నాయకులు పచ్చల శివాజీ తమ్ముడు, యువ కమ్యూనిస్టు నేత, ఖమ్మం జిల్లా సీపీఐ సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్ బావమరిది. పచ్చల శ్రీనివాసరావు పార్థివదేహం గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్డులోని వారి అన్నయ్య పచ్చల సాంబశివరావు ఇంటి వద్ద ఉంచారు. ఈ నెల 7వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటలకు వారి అంతిమయాత్ర ప్రారంభమవుతుందని సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ల శివశంకరరావు తెలిపారు.

సీపీఐ ఆధ్వర్యంలో వరద బాధితులకు కూరగాయలు పంపిణీ

విశాలాంధ్ర–మంగళగిరి : గత వారం రోజులుగా కురిసిన వర్షాల కారణంగా మంగళగిరి మండలం చినకాకాని గ్రామంలోని డీడీ నగర్‌లో నివాసాలు నీటి మునగటంతో బాధితులు పడుతున్న ఇబ్బంది దృష్ట్యా సీపీఐ ఆధ్వర్యంలో కూరగాయల పంపిణీ శుక్రవారం జరిగింది. కేరళ రాష్ట్ర సీపీఐ పార్లమెంటరీ నాయకులు కామ్రేడ్ సంతోష్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ నాయకులు అక్కినేని వనజ, రాష్ట్ర నాయకులు గుజ్జుల ఈశ్వరయ్య, నాయకులు మహంకాళి సుబ్బారావు, కోట మాల్యాద్రి, చిన్ని తిరుపతయ్య, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కంచర్ల కాశయ్య, బొర్రా మల్లికార్జునరావు, గండికోట దుర్గారావు, కుక్కమళ్ళ నాగేశ్వరరావు, జాలాది జాన్ బాబు, కటారి జేసుదాస్, పొదిలి మరియదాసు, జుట్టారు శంకరరావు, బాలస్వామి, గ్రామ సీపీఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితుల సహాయార్థం సీపీఐ విరాళాల సేకరణ

విశాలాంధ్ర–నరసరావుపేట: సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు విజయవాడలో భారీ వర్షాలకి దెబ్బతిన్న వరద బాధితులను, ప్రభుత్వానికి, ప్రజలకి అండగా నిలవాలని కోరుతూ వరద బాధితుల సహాయార్థం నరసరావుపేటలో సీపీఐ నాయకులు శుక్రవారం విరాళాలు సేకరించారు. ప్రజలనుంచి సేకరించిన రూ.8 వేలను రాష్ట్ర కార్యాలయానికి పంపించామని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు తెలిపారు. ప్రజలందరూ వినాయక చవితితో పాటు విజయవాడ వరద బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇతోధికంగా ఆలోచించి మన నరసరావుపేట ప్రాంతం నుంచి సహాయ సహకారాలు అందించాలని రాంబాబు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సీపీఐ నాయకులు ఎస్.కె చిన్న జాను సైదా, జమ్ములమూడి వెంకటేశ్వర్లు, వి.ఆర్ మరియా రమేష్, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

సమాజసేవకులు ఉపాధ్యాయులు

విశాలాంధ్ర–తెనాలి : ఉత్తమ భారత సృష్టికర్తలు ఉపాధ్యాయులని, జాతి నిర్మాణంలో వారి పాత్ర కీలకమైనదని ఇస్రో మాజీ శాస్త్రవేత్త డాక్టర్ చందు సాంబశివరావు చెప్పారు. నందులపేట, గాంధీనగర్‌లో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ హాలులో బొల్లిముంత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతిక సభలో ఆయన ముఖ్య అతిథి సందేశమిచ్చారు. సభకు అభ్యుదయ కళాసమితి ప్రధానకార్యదర్శి వైష్ణవి జూనియర్ కళాశాల డైరెక్టర్ పాటిబండ్ల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. శివరామకృష్ణ ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులను తీర్చిదిద్దారని ఆయన పేరు ఉత్తమ ఉపాధ్యాయులను డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవం సందర్భంగా సన్మానించటం, అవార్డులు ఇవ్వటం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా ఎస్.ఈ.ఆర్.టి. ప్రొఫెసర్ వంగిపురపు శారదాదేవి, విశ్రాంత వ్యాయామ అధ్యాపకులు నల్లూరి వెంకటేశ్వర్లు, మున్నంగి జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పుట్టా అప్పారావు, తాళ్ళూరు హెచ్.ఎం. అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, హెచ్.యం. కుర్రా శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు శాఖమూరి రాజ్యలక్ష్మి, బొర్రా వెంకట సుబ్బారావు, బెల్లంకొండ వెంకట్, అన్నపరెడ్డి నాగమణి, కె.రోజా, మేరీలకు ఉపాధ్యాయ పురస్కారాలను అందజేశారు. మైత్రి హాస్పిటల్ ఎం.డి. డాక్టర్ ఆలపాటి కృష్ణ సందీప్, ప్రియదర్శిని కళాశాల ప్రిన్సిపాల్ చింతల శ్రీనివాసరావు, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మొవ్వా సత్యనారాయణ, ఎస్టీయు రాష్ట్ర నాయకుడు కనపర్తి బెనహర్, సాహితీవేత్త రంగిశెట్టి రమేష్‌లు మాట్లాడారు. సభా ప్రారంభంలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కవి సమ్మేళనం రంగిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. సంస్థ అధ్యక్ష కార్యదర్శులు బొల్లిముంత కృష్ణ, చందు సుబ్బారావులు పర్యవేక్షించారు.

సహాయక చర్యల్లో అంకితభావంతో విధులు నిర్వహించాలి: కమిషనర్

విశాలాంధ్ర–గుంటూరు కలెక్టరేట్ : వరద ప్రభావిత ప్రాంతాలలో చేపట్టిన సహాయక చర్యల్లో సిబ్బంది అంకిత భావంతో విధులు నిర్వహించాలని, సిబ్బందికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు తీసుకుంటామని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. విజయవాడ నగరంలోని 62వ డివిజన్ ఎల్బీఎస్ నగర్, పటేల్ నగర్, లక్ష్మీనగర్, ప్రకాష్ నగర్ మెయిన్ రోడ్, రాధా నగర్ తదితర ప్రాంతాల్లో చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య పనులను శుక్రవారం క్షేత్ర స్థాయిలో కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు డివిజన్‌లో కేటాయించిన ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధంగా పారిశుధ్య నిర్వహణ చేపట్టేలా పర్యవేక్షణ అధికారులు చూడాలన్నారు. పారిశుధ్య పనుల్లో భాగంగా ప్రజారోగ్య సిబ్బంది వరదలకు నిలిచిన వ్యర్థాలను తొలగించాలని, అలాగే వరద తగ్గిన ప్రాంతాల్లోని నివాస ప్రజల ఇళ్లల్లో ఉన్న వ్యర్థాలనూ సేకరించాలని ఆదేశించారు.

వ్యాయామ విద్యా విభాగానికి ప్రతిష్టాత్మక గుర్తింపు

విశాలాంధ్ర–మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని వ్యాయామ విద్యా విభాగానికి ప్రతిష్టాత్మక అంతర్జాతీయ గుర్తింపు లభించింది. చైనా కేంద్రంగా పనిచేసే వరల్డ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అలైన్స్‌లో వర్సిటీ వ్యాయామ విద్యకు సభ్యత్వం ఇవ్వడం జరిగిందని వ్యాయామ విద్య డైరెక్టర్ ప్రొఫెసర్ పీవీఎస్ పాల్ కుమార్ తెలిపారు. చైనాలోని షాంఘై నగరానికి చెందిన ఈ సమాఖ్య ప్రపంచంలోనే 74 దేశాలకు చెందిన విశ్వవిద్యాలయాలతో సభ్యత్వం కలిగి ఉంది. వ్యాయామ విద్య విభాగానికి కూడా సభ్యత్వం లభించడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ సభ్యత్వం ద్వారా విశ్వవిద్యాలయ క్రీడలు వాటి విశిష్టత ప్రపంచ నలుమూలల వ్యాపించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. గంగాధరరావు, ఇన్‌చార్జ్ రెక్టర్ ఆచార్య కె.రత్న షీలామణి, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంలు పాల్ కుమార్‌ను అభినందించారు. ఇప్పటికే విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ క్రీడలకు సంబంధించి సదుపాయాలు ఉండటంతో వాటిని సద్వినియోగం చేసుకొని విశ్వవిద్యాలయ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేసే విధంగా క్రీడలను నిర్వహణ జరగాలన్నారు. క్రీడల ద్వారా రాష్ట్ర ప్రగతిని వర్సిటీ ద్వారా తెలియజేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో విదేశీ విద్యార్థుల విభాగం ఇన్‌చార్జ్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.పద్మావతి, యోగా కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ డి.సూర్యనారాయణ పాల్గొన్నారు.